Regd No M. 1118

సంపుటం 49 సంచిక 22

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

మంగళవారం 24-4-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కేంద్రప్రభుత్వంబడ్జెట్: దాదాపు 72 కోట్ల రాబడికి అదనపుపన్నులు

అక్రమితప్రాంతంఆక్రమిస్తిటిబెట్ వాణిజ్య ఒప్పందం సాధ్యాలు

చైనాకు భారతప్రభుత్వ స్పష్టీకరణ: ఈనెల 11న పంపిన లేఖాంశాలు

రాజ్యసభ సభ్యులకు పత్రం సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

అక్రమంగా ఆక్రమించుకొన్న భారత భూభాగాన్ని ఖాళీచేసి, 1954 నాటి ప్రతిపత్తిని యథాస్థితికి తెచ్చినప్పుడే టిబెట్‌తో నూతన వాణిజ్య ఒప్పందం విషయమై సంప్రతింపులు జరుపడం జరుగుతుందని భారత్ చైనాకు స్పష్టంగా తెలియజేసింది.

ప్రస్తుతము అమలులోవున్న భారత-చైనా వాణిజ్య ఒప్పందము జూన్ 8 వ తేదీకి అంతరిస్తుంది. దీనిస్థానే కొత్తగా మళ్లీ ఒప్పందం చేసుకోవడానికి చైనా భారత్‌ను కోరింది.

చైనా ప్రతిపాదనకు ఏప్రిల్ 11 వ భారత్ యిచ్చిన సమాధానాన్ని మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీ బి. ఎస్. భార్గవ ప్రశ్నకు సమాధానంగా నేడు రాజ్యసభ ముందుంచారు.

1954 లో ఒప్పందం కుదుర్చుకున్నప్పటినుండి చైనా విధానము, సరిహద్దుపై చైనా జరిపే దురాక్రమణ కార్యకలాపాలు భారత్‌కు తీవ్ర ఆశ్చర్యం కల్గించినప్పటికీ, చైనాపట్ల భారత ప్రశాంతిక, విధానము మారలేదని భారత సమాధానములో పేర్కొనబడినది.

భారత్ సమాధానములో యింకా యిలా ఉన్నది. "ఉభయదేశాల శ్రేయస్సుకేగాక ఆసియాలోను, ప్రపంచంలోను శాంతిశ్రేయస్సుకై కూడా భారత్-చైనాలమధ్య స్నేహ, సహకార సంబంధాలు పరిశీల సూత్రాలపై ఆధారపడివున్నవని భారత ప్రభుత్వము గ్రహించివున్నది. తన విధానాలు సహకారము, ఉభయదేశాలమధ్య స్నేహ, సహకార పూరక సంబంధాలను పునరుద్ధరించుటకు చేసే నిష్కపట కృషిని భారత ప్రభుత్వము ఆహ్వానిస్తుంది గనుక, భారత-టిబెట్ ప్రాంతాల మధ్య వాణిజ్యమును, రాకపోకలను పునరుద్ధరించి అభివృద్ధి పరచుటకు కొత్త ఒప్పందానికి సూత్రప్రాయంగా సంప్రతింపులు జరుపుటకు భారత్‌కు ఎలాంటి ఆక్షేపణాలేదు అయితే, ఈ ఒప్పందాన్ని చైనా అధికారులు త్రికరణశుద్ధిగా అమలు జరుపుతారనే విశ్వాసాన్ని కలించేవరకు సంప్రతింపులు జరుపడం కష్టము పరిహరిద్దు వెంట చైనా భారత జాగోళిక సుస్థిరతను ఉల్లంఘిస్తున్నంతకాలము పై ఒప్పందానికి సంప్రతింపులు జరుపబడవు

భారత్‌లో ప్రచురింపబడిన (చైనాలోకాదు) అధికార నివేదికలోని, సరిహద్దుకు సంబంధించిన వాస్తవిక విషయాలు యిప్పటికీ చైనాప్రభుత్వానికి అందివుంటవి. చైనా ఆక్రమించుకున్న లేదా తనది అంటున్న ప్రాంతము భారత భూభాగమని అధికార్ల నివేదికస్పష్టపరచింది ఈ విషయాలు చైనా ప్రభుత్వంచే పరిశీలింపబడినట్లు కనపడిందువల్ల భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి తమ చైనా పర్యటన సందర్భంలో చోతెన్‌లాయ్‌తో సంబంధించిన వాస్తవిక విషయాలను చైనాప్రభుత్వ దృష్టికి తెచ్చారు

ఈ వాస్తవిక విషయాల దృష్ట్యా భారత భౌగోళిక సుస్థిరత, సార్వభౌమాధికారమును గౌరవించుటకు భారత భూభాగమునుండి తన సైన్యాలను ఉపసంహరించుకొని 1954 నాటి సరిహద్దు ప్రతిపత్తిని యథాస్థితికి తెచ్చుటకు, చైనా తాను కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుజరుపుటకు పరిస్థితి చర్యలు తీసుకుంటే భారత్ సంతోషిస్తుంది. ఇలా చేసినప్పుడే భారత్‌కు విశ్వాసము కలుగుతుంది; కొత్త ఒప్పందానికి సంప్రతింపులు జరుపడానికి అవసరమైన స్నేహ వాతావరణము ఏర్పడుతుంది"

మార్చి 8 వ తేదీతో చైనాప్రభుత్వం పంపిన పత్రములో యిలా పేర్కొనబడినది

"వాణిజ్యము, భారత్-చైనాలమధ్య రాకపోకలపై ఒప్పందం సమస్య; భారత చైనా సరిహద్దు వివాదం వేరు వేరు విషయాలు. వాణిజ్యము, రాకపోకల ఒప్పందానికి సంప్రతింపులు జరిపేందుకు భారత-చైనా సరిహద్దు వివాదం ఉభయపక్షాలకు ఎలా అడ్డంకి అవడానికి కారణంలేదు రెండు సమస్యలను ముడిపెట్టే భారత ప్రతిపాదన విషయాన్ని మరింత చిక్కయినదిగా మాత్రమే చేస్తుంది.

భారత్ పందిళిలను ఉల్లంఘింది, అలా ఎన్నడూ చేయలేదంటున్నది టిబెట్‌లో పాయింటు తిరుగుబాటుసమయంలో భారతప్రభుత్వము కాపాడుటం టిబెట్ తిరుగుబాటు దార్లపట్ల సానుభూతిని కల్గిస్తుందనటమే యిందుకు నిదర్శనము నిజమైన ప్రవాస ప్రభుత్వ హోదాలో టిబెట్ తిరుగుబాటుదారులు భారత్‌లో పనిచేసేందుకు యిప్పటికికూడా అనుమతించబడుతున్నారు. కాలింపాంగ్‌లోని చైనా వాణిజ్యసంస్థ తనవిధులను నిర్వహించడం కష్టసాధ్యంగా వుంది."

లోక్‌సభ ఉపసభాపతి

కృష్ణమూర్తిరావు ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు నేడు లోక్‌సభ సభాపతిగా ఎన్నిక అయినారు. వీరికి 258 వోట్లు, ప్రత్యర్థి శ్రీ జయపాల్‌సింగ్‌కు 97 వోట్లు వచ్చినవి.

మొట్టమొదట శ్రీ కృష్ణమూర్తిరావు పేరును ప్రతిపాదిస్తూ వచ్చిన తీర్మానముపై ఓటింగ్ జరిగినందున శ్రీ జైపాల్‌సింగ్ పేరు ప్రతిపాదిస్తూ ప్రతిపక్షము ప్రేరిత ప్రతిపాదనలు మూడు వీగిపోయాయి.

పోటీ తీవ్రముగా జరిగినప్పటికీ సభలోని అన్ని వర్గాలవారు శ్రీరావు ఎన్నికైనందుకు హర్షించారు

ఎన్నిక ఫలితమును సభాపతి బల్లడించిన వెంటనే ప్రతిపక్షస్థానములలో ప్రధానస్థానము అలంకరించవలసిందిగా శ్రీ కృష్ణమూర్తిరావును ఆహ్వానించారు. శ్రీ ఎ. కె. గోపాలన్ ఆయనకు స్వాగతము కావించారు

కృష్ణాజిల్లాపరిషత్ అధ్యక్షుడుగా మాగంటి అంజనీడు ఎన్నిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

కందుకూరు, ఏప్రిల్ 23: కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులుగా పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంజనీడు (కాం) (75) నేటి సాయంకాలం ఏకగ్రీవముగా ఎన్నికైనారు

శ్రీ అంజనీడు పేరును శ్రీ కాకాని వెంకటరత్నం ప్రతిపాదించగా శ్రీ ఎస్. వి. ఆర్. జి. నరసింహారావు బలపరచారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి కలెక్టరు శ్రీ కరీం అధ్యక్షత వహించారు

ఎన్నికల అనంతరం ప్రజా కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ నేటి యీ హామీరహిత స్వభావముతో నుండుకూడ వ్యవహరించ వలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ విభేదాలను తావు ఇవ్వక ఇచ్చి పుచ్చుకునే భావముతో జిల్లా శ్రేయస్సుకు కృషి చేయవలసిందనీ, కాంగ్రెసు ఆశయాలకు అనుగుణముగా పనుచుకోవలసిందనీ సలహా ఇచ్చారు

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ యువకుడు, పుత్సాహవంతుడు అయిన శ్రీ అంజనీడు అధ్యక్షులు ఎన్నిక అవటము సముచితముగా వుందని మంచి పరిపాలనా విధానము రూపొందించడములో తమ పార్టీ సహకారము వుంటుందని హామీ ఇచ్చారు

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ నరసింహారావు, పిల్లమర్రి వెంకటేశ్వర్లు ప్రభృతులు కూడా మాట్లాడారు.

శ్రీ అంజనీడు కృతజ్ఞత తెలుపుతూ తమ కిక్కలిడి జిల్లా అభివృద్ధికి కృషి చేయగలవని హామీ ఇచ్చారు ఈ కృషిలో తమకు పూర్తి సహకారము ఇవ్వవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి చేశారు

నిన్న మధ్యాహ్నం జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకొనుటకు కాంగ్రెస్ పార్టీ సమావేశమైంది. కాని నిర్ణయం జరగలేదు శ్రీయుతులు జి. బ్రహ్మయ్య, పల్లపల్లి రామయం ఆర్. అప్పారావు, బ్రహ్మానంద రెడ్డి, కె. వెంకటేశ్వరావులతో ఒక సంఘాన్ని వేసి అభ్యర్థిని సూచించవలసిందిగా కోరారు. ఈ సంఘం ఇవ్వాళ మధ్యాహ్నం ఒంటి గంటకు పార్టీ సమావేశములో శ్రీ మాగంటి అంజనీడు పేరును ప్రకటించారు. నిన్నటి సమావేశములో శ్రీ కాకాని వెంకటరత్నం శ్రీ నరసింహారావుగార్ల మధ్య పోటీ తచ్చింపనీ, ఏకగ్రీవ ఎన్నిక నిమిత్తము సైపంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిసింది

ఎగుమతుల అభివృద్ధికి ప్రత్యేక 'వ్యాపారమండలి'

—కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:

దేశ ఎగుమతులను ఎక్కువ చేసేటందుకు బ్రిటన్‌లోగల [బోర్డు ఆఫ్ ట్రేడు] వ్యాపారమండలివంటిదానిని స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

ప్రస్తుతం వున్న బోర్డు స్థానే రాగల ఈ బోర్డు మరింత ఉన్నత స్థాయిలో వుంటుంది దీనికి విదేశవ్యాపారమంత్రి ఒకరు అధ్యక్షులుగా వుంటారు. అన్ని వాణిజ్యమండలులకు ఇందులో ప్రాతినిధ్య ముంటుంది.

అటోమిక శస్త్ర చికిత్స

లండన్, ఏప్రిల్ 23 లార్డ్ ఆటీ నేడు ఉదరసంబంధమైన శస్త్రచికిత్స చేయించుకున్నారని, ఆయన స్థితి సంతృప్తికరంగా వున్నదని తెలిసింది.

వ్యక్తిగత ఆదాయంపై అంతస్థులలోపన్ను పెంపు

కంపెనీల రాబడికి పన్ను 5% హెచ్చింపు: ఖర్చు పన్ను రద్దు: సంపద పన్ను వృద్ధి

ఎగుమతుల వృద్ధికి 1 కోటి కేటాయింపు: పార్లమెంటులో మొరార్జీ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేటి సాయంత్రం 5-30 గంటలకు పార్లమెంటులో 1962-63 కు కొత్త బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఈ ఏడాది రెవెన్యూ బడ్జెట్‌లో లోటు 60.78 కోట్ల రూపాయలు వుండగలదని చెప్పారు. ఒక నెల క్రితం ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్‌లో ఈ లోటును 63 కోట్ల 46 లక్షలుగా చూపించడం జరిగింది

రెవిన్యూ పెట్టుబడి ఖాతాలక్రింద బడ్జెట్‌లో మొత్తం లోటు 147 కోట్ల నుంచి 150 కోట్ల రూపాయలకు పెరిగింది.

బొగ్గుగనులకు దూరంగా వున్న పరిశ్రమలకు సబ్సిడీచేసే కొలిమి నూనెపై మామూలుగా విధించే శేవులో నగం రేటు మాత్రమే వసూలు చేస్తారు.

ఎగుమతులకు ప్రోత్సాహం ఇచ్చేందుకుగాను ఈ బడ్జెట్టులో 1 కోటి రూపాయలు కేటాయించబడినాయి.

ఇండియన్ కంపెనీలమీద పన్ను రేటు 45% నుంచి 50% కు పెంచారు. విదేశీ కంపెనీలమీద మామూలుగా వున్నట్లే 63% గా వుంటుంది

ఇందు నిమిత్తము కంపెనీలకు వర్తించే రాబడి పన్ను రేటును 20% నుంచి 25% కు పెంచుతున్నారు అట్లాగే సూపర్ టాక్సు రేటు కూడా పెంచబడుతున్నది.

72 కోట్ల రాబడి

ఆర్థికమంత్రి విధించిన అదనపు పన్నులద్వారా దాదాపు 72 కోట్ల రాబడి వుంటుందని అంచనా.

వ్యక్తిగత ఆదాయపు పన్ను

వ్యక్తిగత ఆదాయాలమీద రాబడి పన్ను రేటు హెచ్చించనూ బడింది, తగ్గించనూ బడింది. పైమెట్టులో సర్‌ఛార్జీలు గాక ఈ రేటు 72.5% గా ఇప్పటు నిర్ణయించారు 5 వేల మెట్లపై విధిస్తున్న పన్నులరేటులలో మార్పు ఏమీ వుండదు.

పన్ను రేటులలో సమమైన హెచ్చుదలను సాగించేందుకుగాను ఇంటరీ మీడియేట్ (మధ్య మెట్టు) సర్దుబాటు చేయబడింది

జీతపు ఆదాయంపై సర్‌ఛార్జీని 5% నుంచి 2½% కు తగ్గించారు.

ప్రావిడెంట్ ఫండ్ విషయంలో మినహాయింపు పరిమితి 10 వేలకు హెచ్చించారు

ఖర్చు పన్ను రద్దు

ఈ సంవత్సరంనుంచి ఖర్చుపన్నును రద్దు చేస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు

1961 ఏప్రిల్ 1 తరువాత రిజిస్టరైన అనుబంధ కంపెనీలనుండి ఇండియన్ కంపెనీలకు మూడేండ్లపైపన్నును 85%కు తగ్గించబడుతుంది. అంతకు ముందు రిజిస్టరు అయిన అనుబంధ కంపెనీల విషయంలో ఈపన్ను ఇప్పుడు వున్నట్లే 80% గానే వుంటుంది

ఆస్తిని సంపాదించినప్పటినుంచి పంపత్సరం లోగా వాటిని అమ్మినప్పుడు వానిమీద వచ్చే లాభముమీద (పెట్టుబడి లాభంమీద) రాబడిపన్ను, సూపర్ టాక్సుకూడా విధిస్తారు

సంపదపన్నుపై రెండుమెట్ల దగ్గర 0.25% నుంచి 0.5% కు పెంచబడుతుంది.

సంపదపన్ను క్రింద కొత్త కంపెనీలకు పూర్వము ఇచ్చిన వినులు బాట్లను ఇప్పుడు తొలగించి వేస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు ఇంతకుముందు కొత్త కంపెనీలకి అయిదేళ్ల వరకు ఈ పన్ను పడని ఏర్పాటు వుండేది

ప్రభుత్వానికి సాధారణ 12 కోట్ల 10 లక్షల ఆదాయం వచ్చేవిధముగా మిల్లు బట్టలు, నూలుపై విధిస్తున్న పన్నులలో ఆర్థికమంత్రి కొన్నిమార్పులు చేశారు

అల్యూమినియం

అల్యూమినియం రేకు మట్టలుమీద పన్ను ఒకటికి వంద రూపాయల చొప్పున హెచ్చింపబడుతున్నది.

బిడి తేయాకుమీద కిలోగ్రాము ఒకటికి 5 నుండి 10 పయాసల వరకు సుంకము హెచ్చింప బడుతున్నది. ఎగుమతి అవుతున్న టీ మీద కిలోగ్రాముకు 15 పయాసల రిబేటు ఇవ్వటానికి నిశ్చయించారు

ప్రాపర్టీ మండులమీద, పేటెంటు మందులమీద సుంకాన్ని 10% నుండి 7.5% కు తగ్గిస్తారు.

అయితే ఈ రెండు పద్దులక్రిందకు ఎక్కువ వస్తువులు వచ్చేట్టుగా చట్టములో నిర్వచనాన్ని మార్చవానికి నిశ్చయించారు.

ఎలక్ట్రికల్ కేబుల్సు, తీగలమీద కస్టమ్ సుంకములు ప్రభుత్వానికి 2 కోట్ల 10 లక్షల ఆదాయం అదనముగా రాకపోవునని అంచనా వేయబడింది

ఉక్కు ఇనుము, అల్లు సీలుక్కు నూలు—వీటికి సంబంధించిన కొన్ని రకాల వస్తువులమీద దిగుమతి సుంకాన్ని 5% పెంచదలచుకున్నారు

దేశములో వాడకాన్ని తగ్గించి విదేశాలకు జాగరపరకలు ఎగుమతి అయ్యేందుకుగాను విధిస్తున్న ఎక్సయిజు సుంకాలవల్ల ప్రభుత్వానికి 8 కోట్ల 12 లక్షల ఆదాయం రాగలదని ఆర్థికమంత్రి తెలియజేశారు

కొత్తపన్నుల విధింపు ద్వారా 72 కోట్లు రాబడి

మొత్తము ఆర్థిక సంవత్సరంలో ఈ కొత్త పన్నుల మూలముగా కేంద్రప్రభుత్వానికి 71 కోట్ల 70 లక్షల రూపాయలు ఆదాయం రాగలదని ఆర్థికమంత్రి అంచనా వేశారు.

కేంద్రము తరఫున 1962-63 లో 68 కోట్ల 88 లక్షల రూపాయల ఆదాయం లభిస్తుంది ఈ మొత్తములో 40 కోట్ల 80 లక్షలు కేంద్రము జాబితాకు, 8 కోట్ల 8 లక్షలు రాష్ట్రాలకు లభిస్తుంది.

ఈ ఆదాయంవలన రెవిన్యూ, కాతాను చూపించిన లోటుపూర్తిగా పరిహారమై పోయి మొత్తము లోటులో 81 రూపాయలు మాత్రమే మిగిలివుంటుంది ఈ 81 కోట్ల రూపాయలలోటును ఋణరాజస్వ పద్ధతిని అనుసరించి భర్తీ చేస్తారు

అగ్గిపెట్టెల పన్ను సర్దుబాటు

ఇప్పుడు 50 పుల్లల అగ్గిపెట్టెను 6 పయాసలకు అమ్ముకొని చిల్లర వర్తకులు కొంత లాభము చేస్తున్నారు ఆ లాభము కుదించిపెట్టుకొనిపోయేటందుకు వీలుగా ఈ రకము అగ్గిపెట్టెలమీద పన్నులో కొన్ని మార్పులు చేయబడుతున్నాయి ఇందువలన ప్రభుత్వానికి 1 కోటి 90 లక్షల ఆదాయం లభిస్తుంది

అగ్నిగుండ మహోత్సవం

నెల్లూరు, ఏప్రిల్ 23: నెల్లూరు మూలపేటలో పేంచేసియుండు శ్రీ వీరభద్రస్వామివారి అగ్నిగుండ మహోత్సవము ఈ నెల 25 నుండి మే 1 వ తేదీ వరకు జరుగును.

'నేపాల్ శాంతిసౌఖ్యాలనే భారత్ వాంఛిస్తున్నది'

రాజు మహేంద్రతో చర్చలలో నెహ్రూ స్పష్టీకరణ: సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:

నేపాల్‌రాజు, ప్రధాని శ్రీ నెహ్రూలమధ్య చర్చలుముగియటంతో వారిరువురు నేడు సంయుక్తప్రకటన చేశారు

అందులో నేపాల్‌రాజు నేపాల్‌లో జరుగుతున్న అల్లర్లగూర్చి నేపాల్ విద్రోహులు కొందరు భారత్-నేపాల్ దేశాలమధ్య కలిగిస్తున్న అపోహలగూర్చి ప్రధానికి తెలియజరిచారు నేపాల్ దృఢంగా సౌభాగ్య వంతంగా వుండటం భారతసౌభాగ్యానికి భద్రతకు ముఖ్యావసరమని నేపాల్ సుస్థిర సౌభాగ్యసంపదలతో విలసిల్లాలని భారతప్రభుత్వం, భారతీయులు ఆశిస్తున్నారని ప్రధాని తెల్పారు

భారత్‌లో స్వేచ్ఛా ప్రకటన అనుమతింపబడినప్పటికీ న్యాయవిరుద్ధమైన ఎట్టి కార్యకలాపాలను భారతప్రభుత్వం అనుమతించదని వారు హామీనిచ్చారు

సంయుక్త ప్రకటన పూర్తి పాఠమిది

'భారతప్రభుత్వాహ్వానంపై నేపాల్ రాజు పతీసుతులతో విదేశాంగమంత్రి తిరిగిరా నేపాల్ ప్రభుత్వ వున్నతాధికారులతో ఏప్రిల్ 18 నుండి 23 వరకు న్యూఢిల్లీని సందర్శించారు.

ప్రధాని, భారతప్రభుత్వంలోని ఇతర మంత్రులతో ఉభయదేశాలకు సంబంధించిన పెక్కు అంశాలపై చర్చించటానికి నేపాల్ రాజు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఉభయదేశాల మధ్యకల భౌగోళిక ఐక్యతకు హితవిస్తాయి సంబంధాల కారణంగా ఈసమస్యలు రెండుదేశాల ప్రజాజీవితంలోని పెక్కు అంశాలకు విఘాతం కలుగచేసేటంత విస్తృతంగా అత్యంత సామీప్యంలో వున్నాయి

'నేపాల్ శాంతిక, ఆర్థిక పురోభివృద్ధి ప్రణాళికలకు, వ్యవసాయసంబంధి సంస్కరణల ప్రవేశానికి నేపాల్ ప్రభుత్వం చేపట్టిన కృషికి విఘాతం కలిగిస్తూ కొందరు సాగిస్తున్న కార్యకలాపాలు లోడ్జెచ్చిన పరిస్థితినిగూర్చి, విద్రోహులైన నేపాలీలు ఉభయదేశాల మధ్య కల్గిస్తున్న అపోహలగూర్చి నేపాల్ రాజు ప్రధానికి తెల్పారు. నేపాల్ దృఢంగా సౌభాగ్యవంతంగా వుండటం భారత భద్రతా సౌభాగ్యాలకు ముఖ్యమని, అందువల్ల నేపాల్ సుస్థిర సౌభాగ్యాలతో విలసిల్లాలని భారతప్రభుత్వం, భారతీయులు కాంక్షిస్తారని ప్రధాని నేపాల్ రాజుకు హామీనిచ్చారు భారత్‌లో భావ ప్రకటనా స్వాతంత్ర్యమున్నప్పటికీ హింసాయుత కార్యకలాపాలు కాని న్యాయవిరుద్ధమైన ఎట్టి చర్యలకాని భారతప్రభుత్వం అండనీయదని ప్రధాని తెల్పారు'

'నేపాలుపురోగమనానికి సంబంధించిన కార్యక్రమాలన్నింటికు భారతదేశ సాయపడుతుందని ప్రధాని తెల్పారు. ఈ సందర్భంలో పంచాయతీ ప్రభుత్వపద్ధతి విస్తరణకు భారత్ తీసుకుంటున్న చర్యలను రాజు వివరించారు. నేపాల్‌లో వ్యవసాయ సంబంధ సంస్కరణల ప్రవేశానికి పంచాయతీపద్ధతి విస్తరణకు కృషిజరుపబడుతున్నదని నేపాల్ రాజు తెల్పారు. నేపాల్ శాంతిక, ఆర్థిక పురోగమనానికి చేపడుతున్న ప్రణాళికల పర్యవసాభివృద్ధికి తగురంగాలలో నేపాల్‌కు సాయపడటానికి భారత్ సదా సిద్ధంగా వుంటుందని రాజు హామీనిచ్చారు.

ఉభయ దేశాల ప్రభుత్వాలు, స్వాతంత్ర్యం సమైక్యతల విషయంలో రెండు ప్రభుత్వాలకు గల ఆసక్తిని గూర్చి వారిద్దరూ ఏకీభవించారు. ఇరువురిలో ఏ ఒక్కరు కోరినా పరస్పర సహకారానికి తీసుకోదగిన చర్యలగూర్చి సంప్రతించటానికి ఇరువురు తమకుగల ఉద్దేశాలను బాహాటపరిచారు.

దుష్ప్రచారవంతమైన ప్రకటనలు అపోహలకు దారి తీస్తున్నాయనే అంశంతో వారిరువురూ ఏకీభవించారు. అట్టి అపోహలు తొలగింపబడాలని ఆ విషయాలపై రెండు ప్రభుత్వాల మధ్యగల అభిప్రాయభేదాలను అవసరమైతే ఇరుదేశాల ఏర్పాటుచేసే వున్నతాధికారుల సంయుక్త అధికార దర్యాప్తులు జరిపి రూపుమాపాలని ప్రధాని, నేపాల్ రాజు భావించారు

నిర్మాణకూటంగా పరస్పరాభిప్రాయాలను వెల్లడిచేసుకోవటంద్వారా నేపాల్, భారత ప్రభుత్వాలు, ప్రజల మధ్యకల సంబంధ బాంధవ్యాలను మరింత దృఢతరమవుతున్నాయని తమరిరువురూ అంగీకరించారు

లద్దీ తగ్గడానికి కష్టపడి చైతిపోరడమే మంచి-చేస్తూనేవున్నారు-పెట్లు తక్కువ చేస్తున్నారు - ఇదుగో - ఇప్పుడు కొత్త గవర్నమెంటు వచ్చీరాగానే పాపం-రేట్లు పెంచింది కదా-ఇంతకన్న ఏం చేస్తారూ—

మహేంద్రకు పిడ్కోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23. నేపాల్ రాజు మహేంద్ర ఉపరాష్ట్రపతి కాపమేతంగా నేటివుదయం యిక్కడినుంచి విమానంలో ఖట్మండూకు బయలుదేరి వెళ్ళారు వీరు భారత రాజధానిలో బసలోజలపాటు వున్నారు

పాలమ్ విమానాశ్రయంలో రాజదంపతులకు లాంఛనంగా పిడ్కోలు యిచ్చారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణ, ప్రధాని శ్రీ నెహ్రూ విమానాశ్రయానికి వచ్చినవారిలో ప్రముఖులు.

గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక నిలుపుదల

సమావేశం జరుపరాదని జిల్లామున్సబు ఉత్తర్వు: పోటీసభ్యుని పిటిషన్ ఫలితం

(స్వకీయ విలేఖరి) గుంటూరు, ఏప్రిల్ 23.

గుంటూరుజిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నుకునే నిమిత్తము నేటి సాయంత్రము 3 గంటలకు జరుగనున్న జిల్లా పరిషత్ సమావేశాన్ని, ప్రిసైడింగ్ ఆఫీసరు, కన్వీనరు అయిన జిల్లా కలెక్టరు జరుపకుండా గుంటూరుజిల్లా మున్సబు ఉత్తర్వులు జారీచేశారు. పరిషత్‌లోని నర్సరావుపేట నాన్-బ్లాక్ సమితి ప్రతినిధి శ్రీ కె. వేంకటేశ్వర రెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక సమావేశానికి ఆక్షేపణ తెల్పుతూ దాఖలు చేసిన పిటిషన్ విచారణను జిల్లా మున్సబు పెండింగ్‌లో వుంచారు.

గుంటూరుజిల్లాపరిషద్‌లో చేరేందుకు యింకా ఆప్షన్‌ను పుపయోగించుకొని పార్లమెంటుసభ్యులు శ్రీ ఎం. వెంకటస్వామి (మచిలీపట్నం) శ్రీ జి. ఎల్లమందారెడ్డి (మార్కాపురం) గార్లకు జిల్లాపరిషద్ ఏమావేశ శాఖలు పంపబడినవి. కాబట్టి ఎన్నికయిన శ్రీ వి. సి. కేశవరావుకు ఏమావేశ శాఖలు జారీచేయబడలేదు. సమావేశ శాఖలు విబంధనలను సూచంలేదు; మరికొన్ని అక్రమాలున్నవి. కాబట్టి స్పష్టమైన జిల్లాపరిషద్ సభ్యులజాబితా లేకపోయినందున జిల్లాపరిషద్ అధ్యక్షుడు పదవికి పోటీచేసివిషయంలో కృషి చేసుకోవడానికి అవకాశము కల్గిందని అని అధ్యక్షుపదవికి పోటీచేయదలచిన శ్రీ కె. వెంకటేశ్వర రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

అడ్వాన్సు పొందండి

300, 600 శా 1200బూ, 50శా 1 బూ, 2 బూ వ్యాపు ప్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగివెళ్లించు పద్ధతిపై పొందండి.
SUJATA (Pri) LTD,
40, Qutab Road, DELHI

స్త్రీలకు

మే 1 నుండి ఆంధ్రమహిళా సభ, మైలాపూరువంగు టెనారస్ మరియు ఆంధ్ర మెట్రిక్‌లకు తరగతులు ప్రారంభమగును వివరములకు 12 నయాపైసల స్టాంపుతో వ్రాయండి

ఉచితము

"కాశ్మీర్ బ్యూటీ"
చేనేత చీరలు.
6 గజముల చీర రు 8/— 2 చీరలు రు 15/—.3 చీరలు రు 21/— పోస్టేజి ఉచితం. 3 చీరలు

కొనువారికి బ్లౌజ్‌బట్ట & క్రొత్తి సంవత్సర డైరీ ఉచితము.
SATISH & CO (A.P M)
Jama Masjid, Delhi 6

ఆయిల్ & నేచురల్ గ్యాస్ కమీషన్

క్రింద తెలుపబడిన వివరముల నుసరించి ఆయిల్ & నేచురల్ గ్యాస్ కమీషన్‌లో "అప్రెంటీస్ షిప్ మెకానిక్స్" ఉద్యోగములకు భారతీయులుండియు, భారతదేశమున శాశ్వత నివాసము శేర్పరచుకొనిన ఉద్దేశమున్న పాకిస్తాన్ నుండివచ్చిన ప్రజలు, నేపాల్, సిక్కిం దేశాలకు చెందిన ప్రజలు, లేక భారతదేశంలోని పూర్వపు ఫ్రెంచి లేక పోర్చుగీసు స్థావరములలోని ప్రజలనుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి:

ఖాళీల సంఖ్య: 100

షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులు లభించినయెడల వారికి 20 సీట్లు రిజర్వు చేయబడినవి. అట్లు లభింపనిచో రిజర్వు చేయబడనివిగా భావింపబడును.

అర్హత: మెకానిక్ ఇంజనీరింగునందు డిప్లమా పట్టా సర్టిఫికేటుగల మెట్రిక్యులేటు.

వయస్సు: 20 సంవత్సరములకు మించరాదు. షెడ్యూల్డు తెగల మరియు డిస్‌ప్లేస్డు అభ్యర్థులకు పరిమితి విషయంలో 3 సంవత్సరములు సడలింపు చూపబడును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు భారతదేశంలో ఎక్కడైనను కమీషనువారి ఒకటి లేక ఎక్కువైన డ్రిల్ సైటులయందు 2 సంవత్సరములపాటు అప్రెంటీస్‌గా పని చేయవలెను. ప్రాక్టికల్ అనుభవములేక డిప్లమా/సర్టిఫికేటు ఒసగబడినవారికి అప్రెంటీస్‌షిప్ కాలము మూడు సం॥లకు పొడిగింపబడవచ్చును. అప్రెంటీస్‌షిప్ కాలమందు క్రింద తెలుపబడిన రీతిగ మొత్తముగా స్టైపండు ఇవ్వబడును. ఇతర విధమైన అలవెన్సులు యివ్వబడవు.

(ఎ) మొదటి సంవత్సరమందు
మొత్తము రూ. 110/—
(బి) రెండవ సంవత్సరమందు
మొత్తము రూ. 120/—
(సి) మూడవ సంవత్సరమందు
మొత్తము రూ. 130/—

కమీషనుయొక్క రెగ్యులర్ క్యాడర్ నందు ఉద్యోగములో చేర్చుకొనుట విషయములో పూర్తి యివ్వబడదు కాని అప్రెంటీస్ షిప్‌ను విజయవంతముగా పూర్తి చేసిన అభ్యర్థులను భారతదేశమునలోని ఏ ప్రాంతమునం దైనను షిప్ట్ మెకానిక్‌గా నియమింపబడ వచ్చును. వేతన స్కేలు రు. 205-7-240-8-280 (రివైజ్డు) మరియు మామూలు అలవెన్సులు. అభ్యర్థులు అప్రెంటీస్ షిప్ కోర్సు పూర్తిచేయగలందుకు మరియు అప్రెంటీస్‌షిప్ పూర్తి చేసిన తర్వాత కమీషన్‌లో 3 సం॥లు పనిచేయగలందుకు బాండు వ్రాసియివ్వవలయును.

దరఖాస్తులను పూర్తి కొలతలనుమీద ప్రాయదగు పేరు, చిరునామా, పుట్టిన తేదీ, విద్యార్హతలు, అనుభవవివరములు, డిగ్రీ, డిప్లమా మరియు టెక్నికల్ యిన్స్టిట్యూట్ అటెస్టెడ్ కాపీలతో గూడ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ & సెక్రటరీ, ONG కమీషన్, టెల్ భవన్, దేహ్రాడూన్—వారి పేరు రు 2/— విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులము/తెగలఅభ్యర్థులకు 50 న పై) జతపరచి, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, 12, లిట్టన్ రోడ్, దేహ్రాడూన్, వారికి 1962 మే 12 వ తేదీలోగా పంపవలయును.

ఇదివరకే ఉద్యోగములోనుండు అభ్యర్థులు తమ డిపార్టుమెంటువారిద్వారా దరఖాస్తులు పంపవలెను దరఖాస్తుల అడ్వాన్సు కాపీలు అంగీకరింపబడవు. సర్వీసులో లేని అభ్యర్థులు తమ పేర్లను లోకల్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలో రిజిస్టరుచేయించుకొని, ఆ రిజిస్టరు నెంబరును దరఖాస్తుఫారంలో తెలుపవలెను.

దరఖాస్తుఫారంయొక్క ఒక కాపీని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసునకు పంపవలయును.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు తమ విద్యాపత్రములు దగ్గరి రైల్వేస్టేషన్ నుండి తిక్కువ మార్గములమీద రెండవ తరగతి ఛార్జి వాపసు యివ్వబడును. ఇందునిమిత్తం రైల్వే అధారిటీ వారి రశీదును చూపించవలెను.

DA-1051(5)/62

ప్రత్యేకం

విలువిద్యతో రామమూర్తి ప్రతిభ: మేధీ ప్రశంస

మద్రాసులో ప్రాచీనరీతుల ప్రదర్శనం

మద్రాస్, ఏప్రిల్ 21:

"కలియుగార్జున" ఎమ్. రామమూర్తి (విజయనగరం) నిన్న నిక్కడ విలువిద్యా ప్రదర్శనంచేసిన సందర్భంలో గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధీ ప్రసంగిస్తూ శ్రీ రామమూర్తి ప్రజ్ఞా విశేషాన్ని కొనియాడి ప్రాచీనక్రీడల ప్రాశస్త్యాన్ని ప్రస్తుతించారు.

శ్రీ కళ్యకొ పరమేశ్వరీ దేవస్థానం ఆధ్వర్యాన జరిగిన ఈ విలువిద్యా ప్రదర్శనకు శ్రీ ఉంఖీ అధ్యక్షత వహించారు.

అంగ్ల అక్షరం ఎన్ మార్కులో వున్న విగు వస్తువులను ఒకేసారి రెండు బాణాలతో ఛేదించడం, కళ్ళు మూసుకొని వస్తువులను అస్త్రములతో చీల్చడం, గాండీవ శిక్షాస్త్ర ప్రయోగం వంటి విద్యలు ప్రొఫెసరు రామమూర్తి ప్రదర్శించి సభికులకు పంధ్రభాశ్చర్యాలు కలిగించారు. గోడులుకు వస్తువులను ప్రేలాడగట్టి, గోడుకు త్రిప్పుతూ కౌశలమిన వస్తువును బాణముతో ఛేదించిన విద్య ప్రత్యేకించి కొనియాడ బడింది.

తొంభైఏడుపడి గడస్తున్న రామమూర్తి నవ యువకునిలా కన్పించారు. యోగ విద్య నేర్చిన ఈ ప్రతిభాశాలి విలువిద్యను హిమగిరిలో అభ్యసించినట్లు ప్రతీతి శ్రీ మెహిత్ శ్రీ రామమూర్తి సోదరీర్ బహూకరించారు

బస్సు & లారీ యజమానులారా!

మీ ఫ్యూయల్ ఇంజెక్షన్ ఆటో మైస్పర్ధనుచితంగానిధి చేయించుకొనుటకు మూడ్డదకు రండి. సదరు ఫ్యూయల్ ఇన్‌జెక్షన్ పంపుల ఓవరు హాలింగ్ మరియు కాలిబ్రేషన్ 24 గంటల్లో పూర్తి చేయబడును. ఆధునిక యంత్ర పరికరములు సుశిక్షితులైన పనివారలు దిగుమతి చేసికొనబడిన భాగముల భారీసాకు కలిగి వున్నాము THE INDIAN ENGINEERING & TRADING CO, 26, Wallers Road, Madas-2

వేలము ప్రకటన

సుమారు 40,000 ఘనపుటడుగులు రాండు టేకు కలప మరియు 10,000 ఘనపుటడుగులు టేకు పైజు కట్టు సుమారు 300 ఘనపుటడుగులు గల లాట్లలో గవర్నమెంటు టింబరు డిపు జన్నారములో తేది 27-4-1962 మధ్యాహ్నము రెండు గంటల నుండి వేలము ప్రారంభించబడును. వేలము 28-4-1962మరియు అవసరమైనచో తదితర దినములలో కూడ ప్రతి దినము ఉదయము 9 గంటలనుండి ప్రారంభింపబడును. ఇతర నిబంధనలు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ కార్యాలయము, మంచిర్యాల, ఆదిలాబాదుజిల్లానుండి తెలుసుకొనవచ్చును.

పి. వి. రమణ,
డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్,
10-4-62 మంచిర్యాల డివిజన్.

చెవిటివారికి చక్కనివార్త

సరసమైన మా శ్రవణ సాధనము రు 200ల కంటే తక్కువ ఖరీదు!

శాస్త్రీయమైన సాధనములద్వారా మీ శ్రవణ లోపములను సవరించుకొనండి

ఇప్పటి క్రొత్తగా వెలి వెనక వాడే యియిడ్డు మరియు ఇతర ట్రాన్సిస్టరు మాడ్యులులతో మాయొక్క చెవుడు పోగొట్టుకొనుడు. మాయొక్క హియరింగ యియిడ్ కన్సల్టెంటు శ్రీ కే ఆర్ రాజగోపాలన్ యీ దిగువ తెలుపబడిన పోట్లయందు బసచేయగలరు అరుణ చెవిటివసములకు తగినట్లుగా యిచ్చుటకు ఆయనవద్ద అనేక సాధనములు గలవు ఆడియోమీటరు సహాయముతో మీకు అవసరమైన చికిత్స చేయగలరు.

అనంతపూరు: రాయల్ రిట్రెరింగ్ రూమ్సు: 1962 ఏప్రిల్ 25, 26, 27 తేదీలు.

కడప • మణీస్ హోటల్, బోర్డింగు & లాడ్జింగు, జి.టి. రోడ్. 1962 ఏప్రిల్ 28, 29, 30 తేదీలు

MODERN RADIO COMPANY
Madras-10

SGI Line

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ అంతస్తు, దిన్‌షావాచార్డ్, బాంబే-1

అండమాన్సు/మద్రాసు సర్వీసు

m v "నికోబార్"

పైనాన్ ప్రయాణీకులతో పోర్టు బ్లయర్ నుండి మద్రాసు కేవుకకు 25-4-1962 తేదీన ఉ॥ 6 గంటలకు చేరుకోగలదు

నౌక నుండి దిగుటకు ఏర్పాట్లు వెంటనే పూర్తుల్వేలో ప్రారంభమగును.

ఏజంట్లు
కే. పి. వి. మేక్ మహమ్మద్ రావర్ అండ్ కంపెనీ.
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్ 22761 తంతి "SHIPINDIA"

తణుకు వద్ద హత్య

రిక్షావాని పరారీ

నరసాపురం, ఏప్రిల్ 21 • స్థానిక ప్రముఖ వ్యాపారస్తుడు అస్రఫ్ ఉద్దీన్ జాని (38) ఈ నెల 18 వ తేదీ సాయంత్రము యిక్కట బయలుదేరి తణుకు తెలూకా అలంపురంలోగల తన కుమార్తెను చూచుటకు వెళ్లుచుండగా అలంపురానికి అరమైలు దిగువలో దారుణంగా హత్యగావింపబడ్డాడు. 18 వ తేదీ సాయంత్రం ఆర్. టి. సి బస్సు ఎక్కి రాత్రి 9 గంటలకు తణుకు చేరుకున్నాడట. అలంపురానికి వెళ్లుటకు యిరిక్షా పిలువడినందున ఒక రిక్షాపై ప్రయాణము చేశాడట జానీపట్ల చేతికి రిస్టువాచి, వేళ్లకు ఉంగరాలు, కొంత సొమ్ము వుండి వున్నదట అందువల్ల రిక్షావాలాకు దుర్బుద్ధిపుట్టి జానీని దారుణంగా హత్యచేసివుంటాడని అనుమానిస్తున్నారు రిక్షావాలా పరారీలో వున్నట్లు తెలుస్తోంది. జానీ మృతి చేహాన్ని యిన్సిటకు తీసుకువచ్చి పరామర్శి చేశారు. (స్వ వి)

హరిజనమహిళలకు 20 కుట్టుమిషన్లు

ప. గో. జిల్లాకలెక్టర్ చే పంపిణీ

తాడేపల్లి గూడెం, ఏప్రిల్ 18 పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరు శ్రీ వైయం. పర్దార్ ఖాన్ నిన్న సాయంత్రం గతసంవత్సరం కుట్టుపనిలో శిక్షణ పొందిన హరిజన మహిళలకు 20 కుట్టు మిషన్లు పంచిపెట్టారు వెనుకబడిన జాతులకు చెందిన యిద్దరు దొమ్మర్లకు ఎద్దులు కొనుక్కునే నిమిత్తం ఒక్కొక్కరికి రూ 400 లు చొ॥న యిచ్చారు యీ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ వై యం, పర్దార్ ఖాన్ అధ్యక్షత వహించారు అధికారులు అనధికారులు పలువురు హాజరైనారు పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బి వి. సుబ్బారావు ప్రసంగిస్తూ, హరిజనులకు పంచాయతీ సమితులలో యెక్కువ సదుపాయాలు కలగజేసేందుకు అవకాశాలు చాలా తక్కువగా యున్నాయని అన్నారు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చెలగల దానిరెడ్డి ప్రసంగిస్తూ, పంచాయతీ సమితులలో యెక్కువ సదుపాయాలు లేకపోయినను, ప్రభుత్వం ఒకటి రెండు ప్రణాళికలలో హరిజనా భ్యుదయానికి, వెనుకబడిన తరగతులకు, గిరి జనులకు కొట్లకొలది ఖర్చు పెట్టిందని' అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ వై. యం. పర్దార్ ఖాన్ ప్రసంగిస్తూ, యీనాడు హరిజనులు అభివృద్ధికి అనేక సదుపాయాలు కలగ చేస్తున్నారని, మీలో కూడా చాలామంది విద్యావంతులుగా తయారయే పరిపాలన చేస్తున్నారని అన్నారు జిల్లా పౌరసంఘ సంక్షేమాధికారి శ్రీ యం. కనకరాజు వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది' (స్వ వి.)

అదాలాతో సంప్రతింపులు

మళ్ళీ లియొపాల్డ్‌విల్లి వెళ్ళేదుకు షోంబే సిద్ధం

ఎలిజబెత్‌విల్లి, ఏప్రిల్ 22. కాంగో ప్రధాని అదాలాతో సంప్రతింపులు కొనసాగించేందుకు లియొపాల్డ్‌విల్లి వెళ్ళటానికి తాను సిద్ధమేనని కటంగా అధ్యక్షుడు షోంబే పేడక్కడ అన్నారు.

తమకు కొంత సమయం గావుందని, సయం అవటంతోటే అక్కడికి వెడతామని, తమ భద్రత విషయంలో సమితి ఇచ్చిన హామీలు తృప్తికరంగా వున్నవనీ ఆయన అన్నారు.

మహిళా నవజీవన మండలి

హైదరాబాద్, ఏప్రిల్ 26:— శ్రీమతి ప్రేమలతాగుప్తా వచ్చే సంవత్సరానికి మహిళా నవజీవన మండలి అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీమతి బ్రహ్మానందరెడ్డిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఇంకా ఈ క్రిందివారు ఎన్నికైనారు. గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీమతి నీలాయూఫ్‌కర్, మండల కార్యదర్శి: శ్రీమతి సుశీలాబర్మ, పాఠశాల కార్యదర్శి: శ్రీమతి కాంతాబాషా, క్లబ్ కార్యదర్శి: శ్రీమతి కమలా శ్రీమాల్, సేవాసదన కార్యదర్శి శ్రీమతి జయమాబాయి, గ్రంథాలయం కార్యదర్శి: శ్రీమతి శశికంతలాగుప్తా.

కార్మిక తగాదా పరిష్కారం

హైదరాబాదు, ఏప్రిల్ 26:— బయోలాజికల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ డైరెక్టర్లు, కార్మిక సమితి అధ్యక్షుడు శ్రీ యస్. పద్మనాభరెడ్డి అనేక ప్రధాన సమస్యల పరిష్కారమునకు సంబంధించిన అప్పందముపై సంతకాలు చేశారు.

ఈ అప్పందము వలనపరించి ప్రతి కార్మికునకు రు 17 కు తగ్గకుండా రు 52 కు మించకుండా లభిస్తుంది.

'సూరిలాంటిసూత్రకర్త సభూతో న భవిష్యతి'

శతజయంత్యుత్సవంలో దువ్వూరి వేంకటరమణశాస్త్రి ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 22:

"తెలుగున సూత్రకర్త అనుపేరు సూరికి తప్ప ఇతరులకు ఇంతకుమునుపు లేదు. ఇటమీదరాదు" అని శ్రీ దువ్వూరి వేంకటరమణ శాస్త్రిగారు నిన్నరాత్రి శ్రీ చిన్నయ్యసూరి శతజయంత్యుత్సవ సభలో మాట్లాడుతూ చెప్పారు. కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటరమణశాస్త్రి ఇంకా ఇలా చెప్పారు. "మనపట్ల లాక్షణికులు ఎందరో వున్నారుగాని చిన్నయసూరి వలె జీవితమున వ్యాకరణమే ప్రధానముగా ఎంచుకున్నవారు లేరు. ఆ విషయమున అతనివలె శ్రద్ధాసక్తులు, శక్తియుక్తులు కళ్యాణ్య పాటవములు చూపించినవారు కనరారు కవితాశిల్పికుడు తన్నిర్మాణ కౌశలము, అలవడినను ఈతనికి శాస్త్రసూత్రములందు పరిశ్రమ సక్తియు, గౌరవాదరములును అధికములు చిన్నయసూరి చిరకాలము ఆచార్యుడై బాలురకు అనేకులకు అధ్యాపకకృత్యము సాగించినవాడు ఎప్పటికినీ బాలకులే కాగలకవులని భావించినవాడు. తాను కవితా రచనము నే ప్రధానముగా సెంచుకొని ఒండు రెండు కావ్యములగానించి లోకమున కిచ్చుటకంటె ఇటి కావ్యములు వేనవేలు సంతరింపవలసిన బాలురభాషను పటుత్వముగలశాస్త్రసూత్రమున చక్కదిద్ది తీర్చుట పూర్ణకృషి ఎంచినాడు పాండిత్యమునందలి పేరుకు శాస్త్రసంప్రదాయమును పరిపుచ్ఛుకొనుచు వ్యాకరణ మనదగిన లక్షణ గ్రంథమును రుచిరమగు రచనలో వెలయించినాడు కావుననే తెలుగు శాబ్దికులలో చిన్నయసూరికిని, తెనుగువ్యాకరణమునకు అనితరలభ్యమైన ప్రశస్తి, ప్రచారములు దేశమున ఈనాడు పొదుకొన్నవి.

పూర్వ వ్యాకరణములందు మిక్కిలి తక్కువైయున్న అచ్చతెలుగు శబ్దలక్షణమునుగూడా పూరింపవలయును సరళమైనభాషలో చక్కని పదనిరచన గావించు నేర్పు బాలురకు గలిగింపవలయును. ప్రాచీనభాషనుండి బాలురకు అందింపవలసిన శబ్దములు సేకరించుటకై భారతాదిగ్రంథములు పరిశోధింపవలయును. నైశిత్యాదిసౌకర్యములకై పరిచ్ఛేదకల్పనాది రచనా ప్రణాళికను పరిశ్రీతరీతిని సంతరింపవలయును ఉపపాదనరీతి లలితముగా నుండవలయును — అనునవి సూరిసంకల్పముగా బాలవ్యాకరణకర్తకు నుబట్టి తెలియుచున్నది. సూరికి పదనిరచనపై మక్కువ అధికము, తద్రచనమున అతనికిగల కౌశలము అసాధారణమన్నది మూలాలు మూట కావు. ఆ పదనిశైలి పాటలేవిధి. అతి రమ్యమైన పదయితలు పలువురు ఆ శైలిని శైలి సూరెండ్లనుండి తిప్పనను జేయుచు తింటాలని పడుచున్నారు. అది ఎట్టి ఇంద్రజాలమోగాని పట్టు దొరికినది కాదు తరచి చూడగా వ్యవహార భాషలోని జీవ కళలుగల పలుకుబడు లన్నిటినీ ప్రాచీన భాషతో మేళవించి కూర్పు సాగించినట్లు మాత్రము గోచరించును ఏవి పాళ్లలో కలిపియుండెనో ఆజీ తెలియకున్న రహస్యము పరవస్తువారు తెరచాటువారు అంజనము లెన్ని వచ్చినను 'అమృతాంజనము' పాళ్లు మాత్రము పదిరినవిగావు

ఎంతయత్నించినను ఆ శైలి వున్నది వున్నట్లు మనకు అబ్బుట దుర్ఘటము. అది అతనిసొత్తు. అట్టి నేర్పు బాలురకు కలిగిన బాగుండునని యూతనికి ముచ్చట. అందులకే అతి రమణీయము ఆహ్లాదకరమునగు పదనౌకర్యమును ఆదర్శముగా రచియించి బాలురకు అందించుచు.

"తుదముట్టగ నీ శబ్దరు
పదిలముగా చదివినట్టి
బాలుర కోరిక
బోడలును భాషాజ్ఞ వదము
పరుగునన్ గద లేక నీతి
కుశలిత్వంబున"

అని పలికినాడు. అది ఆజ్ఞకదా! ఉపదేశమా! అభిలాషయా! ఆనందమా!

పేదప్రజ ఓపదులనుండి తియ్యని రసాయనము దించినాడు. రచించినదిన్ని కష్టము, దుష్కరము కనుక వ్యాకరణమే అయినను దానిని ప్రతిపాదించు రీతులు లలితముగా నుండవలయునని అతని పరూపాలము. ఇట్టి శిష్టార్థ లాలిత్యము కావ్యములందు పళిలక్షింపదలసిందిగాని వ్యాకరణములయందు దాంపవలసినదికాదు అయినను నీలపడినంతవరకు లక్షణ గ్రంథము పయితము రమణీయతకు లాలిత్యరీతులకు దూరము కాదగదని మూరి తలంపు. పలుతావులందు పదనమైనను అప్రయత్నముగ గణబద్ధమైన శైలి యాసుకూలమై శ్రుతిపేశలమగుట సూరి రచనలో గోచరించు ఒక ప్రత్యేకలక్షణము నీతిపరమైన అంతరాశయగరమణీయమగుటకు జదివినూడ కొంత కారణము. కావ్యరచనము దేనా కథనతని సూత్రములందును, వివరణములందును ఉదాహరణములగాను అట్టి తీరే కానవచ్చును

చిన్నయసూరి వ్యాకరణము పాలార్ జంగ్ చిత్రశాలవంటిది సూరి అనేక శాస్త్రములందును, అనేక భాషలందును అసామాన్యమగు పరిజ్ఞానము కడించిన ప్రతిభాశాలియని అతని జీవితచరిత్రము తెలుపుచున్నది పట్ట శాస్త్రములగాని వ్యాకరణశాస్త్రమున అతని కలపాండితీ పటిమనిట్టిదా బాలవ్యాకరణమే తెలుపగలదు.

వ్యావహార, గ్రాంథిక భాషా వాదము

ఈ 20 వ శతాబ్ద ఆరంభ దశలో గ్రాంథిక వ్యావహారిక భాషా విప్లవము తీవ్రముగా సాగినఘట్టము ఎలగు ఎరిగి నదే ఆ భాషా సంగ్రామ దినములలో సారస్వత సభలు జరుగని పట్టణములు లేవు భాషాచర్చలు సాగని పల్లెలు లేవు ఆవాద ప్రతిపాదములు ప్రకటించని పత్రికలు లేవు ఆ సంగ్రామమున వ్యావహారిక వాదులలో భాషా పతి లైన ప్రముఖులెల్లరును చిన్నయసూరి నడ్డాటించని సభ లేదు. అతని రచనలను ఖండన దృష్టితో విమర్శింపని సమావేశములేదు అతని లక్షణమార్గమును ఎదుర్కొనని పత్రిక లేదు ఆ కాలమున ఎవరంత పెనియోగ్గినను చిన్నయసూరిని గురించిన ఖండన,విమర్శన కోలాహాలు మేర్లతాడేతినుక చుండినది. వ్యాకరణ మమనూట లేనిచో ఎటుంగని మూలమూల లందుగూడా వ్యావహారికులకలవ సూరి పేరు మారుమ్రోగినది "

'వ్యావహారిక వాదమునకు ప్రధాన ప్రతిబంధకులు లాక్షణికులు గావున్న ఆ లాక్షణికుల మార్గములను ఖండింప ప్రయత్నించుట వారి పక్షమున కవసరము కాదు. అనుపపన్నము కాదు. చిన్నయసూరికి ముందటివారును సమకాలికులును లాక్షణికులు లెందరో పుడమిన వారి పెల్లరను జూచివిడిచి ఆ భాషాసమరమున చిన్నయసూరి నొక్కనిని ప్రతిపక్షవీరునిగా పరిగణించి పట్టుటకు హేతువేమో? గ్రాంథిక భాషాపక్షిని పెంపొందించుటలో లాక్షణికులందరిలో ఎవరికి శక్తియుక్తు లధికమో ఎవరి వ్యాకరణము బాలకులకు సెక్కువగా ఆకర్షించినదో అతనిని ఒక్కనిని త్రోసిపుచ్చినచో మన వాదమునకు మరి అడ్డులేదని నిశ్చయించుట తప్ప దానికి హేత్వంతర మేమియులేదు'

'దీనివిబట్టి సూరిలాక్షణిక శాయ పడుగా ప్రతిస్పర్ధి పర్యవసించే తూ దా భావింపబడినట్లుస్పష్టముగా తెలియుచున్నది అతని వైశిష్ట్యమునకు లోని నిదర్శనమొక్కటిచే చాలును. నిజమునకు ఈ సందర్భమున చిన్నయసూరికి గారవముతో గ్రాంథికులు కూర్చిన కావ్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 సంగీత రూపకమునుండి పాటలు 9-30 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రికార్డు) 6-55 ప్రసార విశేషాలు 7-15 సంగీత శకలం 7-30 హైదరాబాద్ వలె 8-15 హిం. వా. 9-15 ఢిల్లీ నుండి రికార్డు.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం ప్రసంగము 1 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రికార్డు) 1-30 ఆర్. కృష్ణమూర్తి: వీణ 2 వా శాస్త్రీయ సూచన

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బొమ్మరిల్లు పాటలు: 7-45 లలిత సంగీతం: వి. పరశ 8 నాటిక (మద్రాస్ నుండి రికార్డు) 8-30 ఎ. బి. ఆర్ వాద్య బృందం 9-15 [లలిత సంగీతం: వి. పరశ 9-30 ఢిల్లీ నుండి రికార్డు 9-50 ఆర్. కృష్ణమూర్తి. వీణ 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

(416 7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం, 6-50 భక్తి స్పాదల్ గళ, 7-00 వాద్య సంగీతం, 7-10 నాటికార్యక్రమ వివరణ (తమిళం), 7-15 శ వా. 7-30 ఎమ్ ఎస్ దండపాణి దేశికర్, 8-00 మధురగీతం

మ॥ 1-00 పెణులగం (తిరుచ్చినుండి రికార్డు), 1-30 గానమంజరి, 1-40 హిం వా 1 50 గీతమంజరి, 2-00 శ వా 2 10 వాతావరణ సూచన

సా॥ 5-30 నీలా పటలాజన్: వీణ, 6-05 ప్రాంతీయ కార్యక్రమం, 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రికార్డు), 7-15 తం. వా. 7-30 రాజ్యమృదంగం ప్రసంగం (తమిళం), 7-45 పుదువీదు నాటిక (తిరుచ్చినుండి రికార్డు), 8-00 ఎం. ఎస్. పంచాపకేశన్, 8-30 మద్రాస్ విద్వత్ 9-00 భక్తి సంగీతం: ఎమ్ ఎస్. విశ్వనాథన్, 9 30 అరుణగిరి నాథర్ సంగీతోత్సవం (తిరుచ్చినుండి రికార్డు), 11-00 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

(211 8, 49.80 మీటర్లు)

ఉ॥ 6-45 ఎవలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎవలె

(211 8, 41 32 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తిరుచ్చినుండి రికార్డు) 1 కదంబం 1-40 గీతమంజరి 2 మధురగీతం.

(211 8, 60 98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-05 ఎవలె 6-15 కార్యక్రమవివరణ (తమిళం) 6-30 కదంబం 7-15 బృందగానం 7-30 రాగవిశేషం: 7-45 చర్చవేదిక: నాటిక నకలా రచనలో యేది ఎక్కువ కష్టము చర్చ 8 కాలక్షేపానికి, హాస్య నాటిక 8-30 కౌముదీ సుబ్రహ్మణ్యం 9 25 వాద్యసంగీతం 9 30 ఢిల్లీ నుండి రికార్డు 9-45 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

లండన్ టాక్సీ డ్రైవర్ల దుశ్చర్యలు

అధికారులే అదుపులో పెట్టాలని కార్యదర్శి

లండన్, ఏప్రిల్ 23 ఇక్కడి విక్టోరియాస్టేషన్ వద్దవుండే టాక్సీ డ్రైవర్లలో కొందరు, కొత్తగావచ్చే పాకిస్తానీల వద్ద ఎక్కువడబ్బు వసూలు చేస్తున్నారనీ ఆ విషయమేనని ఆ డ్రైయివర్ల సంఘం కార్యదర్శి విన్న అన్నారు.

అయితే, అటువంటి వారి సంఖ్య అత్యల్పమనీ, వారి దుశ్చర్యలను అరికట్టటానికి తాము కాయకష్టపడి ప్రయత్నిస్తారనీ, నిజానికి ఇటువంటివి జరగకుండా చూడవలసింది పోలీసు అధికారులనీ ఆయన అన్నారు

ఎమ్. ఏ. (ఫైనల్) మౌఖిక పరీక్ష

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19 • ఎం ఏ (ఫైనల్) ఎకనమిక్స్ అభ్యర్థులయిన ఈ క్రింది నంబర్లవారికి మే 1 వ తేదీ మంగళవారం ఉదయం గం 10—30 వి లకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎకనమిక్స్ శాఖలో మౌఖిక పరీక్ష జరుగుతుంది

నంబర్లు 22 నుంచి 30 వరకు, 47 నుంచి 58 వరకు.

పరీక్ష తేదీన ఈ అభ్యర్థు లందరూ హాజరవాలని పరీక్షల కంట్రోలర్ పత్రికా ప్రకటన చేస్తున్నారు

మేలుకంటే స్పర్థతో వ్యవహారికులు కూర్చినదే ఎక్కువ మేలుగా సెంచుకొనతగినది

సూరి విశిష్టత జన్మసిద్ధము సూరికి ముందు ప్రసిద్ధులగు కాంద్రలాతుణికులందరు అద్వైతులు తతిని విశేషులు అద్వైతము కాదు విశిష్టమగునద్వైతము. కాబట్టి బాలవ్యాకరణము రక్షించవలని వలె అద్వైత వ్యాకరణమగాదు మరి విశిష్టాద్వైత సాంప్రదాయ సంకలితము కావుననే విపుల త్రిప్పనను ఉదాహరణ వ్యాజమున హరినామ కీర్తనమే వినవచ్చుచుండును

"నందకనయుండు
కృష్ణుండు నాకు దిక్కు
దేవకీపుత్రుడాతని
సుతుండు నెపుడు
కుంభవిధాయుల రామ
కృష్ణుల భజింతు
భువన వంద్యుని
'రుక్మిణి భగడు' చుండు
అతులుడై, అప్రమేయుడా
హరిని గొలుతు
అద్యుడు అప్రమేయుడు
నను హరిని గొలుతు
అద్యుడు నమేయ
గుణుడు నే హరిని గొలుతు
అద్యుడై యప్రమేయుడై
అఖిలసేవ్యు
డై ఎసంగెడు దేవుని
బళినుతింతు
ఆర్తహరుడనా నిను
గొలుతు పంబుజాక్షు."

వ్యాకరణము చదువుచు పడుచుకడుపు ఇట్టి హరికీర్తనము గానించుటకొను పక్షకాశము గలుగుట బాలకుల యదృష్టముగా భావింపదగును.

సూరి యన్నట్లు "తిక్కుంగల విశేషంబులు ఆర్య వ్యవహారంబుల తెలియుట శ్రేయంబు" చిన్నయసూరి విద్యాణమునకు జోహారులు.

మార్కెట్ వివరములు

హైదరాబాద్

హైదరాబాద్, ఏప్రిల్ 23: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

1	సన్నబియ్యం	75/95
2.	దొడ్డుబియ్యం	50/51
3	అక్కులబియ్యం	57/60
4	నవుదు 19 బియ్యం	53/58 50
5	గొట్టిబియ్యం	49 50/50
6	వం 24 బియ్యం	64/67
7	ఎన్ కే బియ్యం	63/64
8	కు

పరిమిత సమస్యలపై మధ్యవర్తిద్వారా చర్చలు

శ్రీ నెహ్రూ సూచనను పాకిస్తాన్ ఆమోదిస్తున్నట్లు విదేశాంగమంత్రి వెల్లడి

రావల్పిండి, ఏప్రిల్ 23 కాశ్మీర్ వ్యవహారం విషయంలో పరిమితం సమస్యలపై 'మధ్యవర్తిత్వ పరిష్కారానికి పాకిస్తాన్ సంసిద్ధమేనని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మంజూర్ ఖాదిర్ నేడిక్కడ అన్నారు.

న్యూఢిల్లీ, పత్రికా విలేఖరుల సమావేశంలో 21వ భారత ప్రధాని శ్రీ నెహ్రూ వ్యక్తపరిచిన అభిప్రాయాలను ప్రస్తావిస్తూ సార్వభౌమత్వంపై మధ్యవర్తిత్వ చర్చలకు తాను అంగీకరించేది లేదన్నట్లుగా శ్రీ నెహ్రూ మాట్లాడారని, అవలు సార్వభౌమత్వం మధ్యవర్తిత్వ చర్చలకు సంబంధించిన విషయమని శ్రీ నెహ్రూ భావించి యుండవచ్చునని, 1948 ఆగస్టు 18వ భద్రతామండలి చేసిన తీర్మానంలో సూచించినట్లుగా నిష్పాక్షికి కరణంగా సమస్యలపై మధ్యవర్తిత్వ పరిష్కారానికి శ్రీ నెహ్రూ ఒప్పుకున్నట్లుతో సాగిందని, అదే జాబ్ సమయంలో పాకిస్తాన్ కూడా పరిమిత సమస్యలపై మధ్యవర్తిత్వ పరిష్కారానికి సిద్ధమేనని శ్రీ ఖాదిర్ వివరించారు.

కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారాన్ని పొందించడమే పాకిస్తాన్ ప్రధాన లక్ష్యమని శ్రీ ఖాదిర్ చెప్పారు.

ఉత్తీర్ణుల శాతం పెంచేందుకు కృషి

మంత్రి శ్రీ నరసింహారావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22:— పాఠశాలల్లో పరీక్షలలో ఉత్తీర్ణులయే విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా కృషి చేయవలసిందిగా విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇక్కడ 30 మైళ్ళ దూరంలోవున్న రెండు జిల్లాల పరిషత్ ఉన్నత పాఠశాల కార్యనిర్వాహక సభకు అధ్యక్షత వహిస్తూ తెలియజేశారు.

అధిక సంఖ్యలో విద్యార్థులు పరీక్షల్లో తప్పడానికి కారణమేమిటో, అసలు లోపం ఎక్కడ వున్నదో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీవ్రంగా ఆలోచించాలన్నారు. విద్యా ప్రమాణాలు పడిపోతే, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని మంత్రి చెప్పారు.

ఇటీవలి కాలంలో పాఠశాలలు ఏర్పడటమని, తక్కువ గ్రంథాలయాలు, తర్వ సౌకర్యాలతో లేబోరేటరీలు, మరింతగా గ్రామ్యమయేటట్లు బోధించే ఉపాధ్యాయులు క్రమశిక్షణకు కట్టుబడుంటే విద్యార్థులు వున్నప్పటికీ అవి పాఠశాల అనబడుతుందని శ్రీ నరసింహారావు తెలియజేశారు.

వ్యాపారదక్ష హోటళ్లేను, కళ్ళత్రిత్వ హోటళ్లేను, అటలహోటళ్లలోను గెలవాలనుకునేవారికి మంత్రి బహుమతులను పంచిపెట్టారు. పాఠశాల వారి కళ్ళత్రిక 'ప్రగతి'ని ఆవిష్కరించారు. ప్రతి ప్రతిలో పత్రికను చదివితే కొనుగోలుచేయాలని మంత్రి అన్నారు.

అంతకుముందు, ఇబ్రహీమ్ పట్నం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

అంగోలా జాతీయ వాదులకు శిక్షణ

తమ సైన్యంలో ఇవ్వడానికి నైజీరియా అంగీకారం

లాగోస్, ఏప్రిల్ 22: అంగోలా జాతీయవాదులకు నైజీరియా సైన్యంలోను, పోలీసుదళంలోను తరిఫీదు నివ్వడానికి ఒప్పుకొన్నట్లు అంగోలా రాష్ట్రీయ ప్రభుత్వ ప్రధానమంత్రి శ్రీ ఆర్. హోల్డెన్ రాబర్టో చేసిన వెల్లడించారు.

శ్రీ రాబర్టో నైజీరియన్ విదేశాంగ మంత్రి శ్రీ జాజా వాచుతో నిన్న రెండుగంటలపేపు సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశపరచిన ఫలితంగా అంగోలా జాతీయవాదులకు ఆర్థిక సహాయం, సైనిక శిక్షణ ఇవ్వడానికి నైజీరియా అంగీకరించిందని శ్రీ రాబర్టో చెప్పారు.

గోవారేవు పనివారు

ప్రధానరేవు పనివారల ప్రతిపత్తి తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 22: దేశంలోగల మూడు ప్రముఖ రేవులలోని డాక్ పనివారికిగల పదవీ హామీలు, తత్సంబంధమైన చట్టాలు 'గోవాలోని రేవులకు కూడా వర్తించాలని కేంద్ర ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. డాక్ పనివారల సమస్యలు తీర్మానించింది.

దేశంలోని ఆ ప్రధాన రేవులకు సంబంధించిన 600 మంది పనివారలు, యీ రెండురోజులపాటు జరిగే సమావేశానికి హాజరయ్యారు.

ఖండిపోటు దొంగ భన్వార్‌సింగ్ అరెస్టు

జైపూర్, ఏప్రిల్ 22: పేరు మోసిన ఖండిపోటు జాయకుడు జగ్మల్ సింగ్ ముఠాకు చెందిన భన్వార్ సింగ్‌ను బికనీర్ జిల్లా సోభా గ్రామంలో నిన్న పోలీసులు అరెస్టుచేసినట్లు తెలిసింది.

బికనీర్, జాగోర్ జిల్లాలలో ఇటీవల తమ ముఠా జరిపిన వరాలు దోపిడీలతో ఇతనికి సంబంధం ఉన్నదట. ఇతనివద్ద ఒక తుపాకీ, 22 ఉపయోగించని కార్టూలూ పోలీసువారు స్వాధీనం చేసుకొన్నారట.

ముఠా జాయకుడు జగ్మల్ సింగ్ పాకిస్తాన్‌లో తల దాచుకొంటున్నాడట.

కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం

కార్యదర్శి ఎన్నికవిషయం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: రెండు రోజులపాటు సమావేశమై ఎన్నికల ఫలితాలను సమీక్షించిన తరువాత అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గ సమావేశం నేడు ముగిసింది.

పార్టీ జాతీయ సమితి కేంద్ర తన దీర్ఘకాలిక సమావేశాలు ప్రారంభిస్తుంది.

ఈ జాతీయసమితి ప్రధాన కార్యదర్శి ఎన్నుకోవల్సి వున్నది అంటేగాక వీరు ఎన్నికల ఫలితాలనుకూడా సమీక్షిస్తారు. ఆ తర్వాత 22వ పోలియట్ కమ్యూనిస్టు పార్టీ సమావేశాన్ని కూడా వీరు పర్యవేక్షిస్తారు. కార్యదర్శి లేకుండా విద్యాసమితి సమావేశం అవడం రాజకీయ తొలిసారి

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 23 ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ 1962వార్షికంలో నిర్వహించిన పరీక్షలలో ఈ క్రింది వారు ప్యాసయినట్లు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి. వి. రమణారావు ప్రకటిస్తున్నారు

రెండు పార్టులు

4 6 12 16 టు 28 26 టు 31 33 35 37 38 40 43 44 46 టు 49 51 52 55 56 59 టు 68 66 టు 68 70 75 78 టు 80 82 85 టు 92 95 టు 100 102టు 104 106 108 టు 111 113 157

పార్టు I (మాత్రం) (సివిల్)

64 115 టు 120 122 టు 124

పార్టు II (మాత్రం) (క్రిమినల్)

9 టు 11 13 15 34 36 39 53 57 58 65 71 73 77 88 126 టు 131 133 టు 138 140 టు 142 144 టు 147 149 టు 152 154 టు 156 158

గుంటూరుకు చెందిన శ్రీ ఎ. సత్యనారాయణపంతులు ఏర్పాటు చేసిన సభామతి ప్రధమశ్రేణిలో వచ్చిన శ్రీ టి పొందజన్యాను (నెం 47) గారికి లభించింది

రేడియంసంస్థలో కోబాల్టు విభాగం

హైదరాబాదు, ఏప్రిల్ 23 సుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీనవాజ్ జంగ్ నేడు రేడియం రేడియం ఇన్‌స్టిట్యూట్, పుట్టపర్తి ఆస్పత్రిలో కోబాల్టు విభాగాన్ని ప్రారంభోత్సవము జరుపుతారు. రు 7 లక్షలు ఖరీదు గల ఈ విభాగమును కెనడా దానమిచ్చింది. ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ వయ్యర్ ఆలీ కెనడానుంచి తీసుకొని వచ్చారు

పరిశ్రమలకు లైసెన్సులు

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: 178 రకాల పరిశ్రమలను ఒక జాబితాగా పరిశ్రమల మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది. 1951 చట్టము క్రమపరించి యీ పరిశ్రమలకు లైసెన్సులు యిమ్మని కోరిన అర్జీలను లైసెన్సులని చేసే పంపు ప్రమేయ మేలేకుండా తిరస్కరిస్తారు అలాగే మరొక 19 పరిశ్రమలను ప్రకటించి, వీటికి లైసెన్సులు కోరినవారికి లైసెన్సుల పంపుం అనుమతి, అనుమతీ ఇవ్వకపోయినా లైసెన్సులు నిబంధనలు, 30, సెప్టెంబర్ 1962 వరకూ చెల్లుబడిలో వుంటాయి.

కాయిలెండ్ మతపీఠాధిపతి ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు రాజధానిలోని సయాం పౌరులు ఒకరొకరుగా వచ్చి వారి దర్శనం చేసుకున్నారు

గిడ్డంగిలో ధాన్యాలు నిల్వచేసుకోవాలి

గిడ్డంగి వారోత్సవ సభలో తూర్పుగోదావరి కలెక్టర్ ఉద్బోధ

రాజమండ్రి, ఏప్రిల్ 22: కేంద్ర గిడ్డంగులలో నిల్వచేసుకున్న పరకులను వీలయినంతలో రైతులు ప్రభుత్వము తీసుకోవల్సిన రైతులు, కర్షకులు అనుమానించేందుకు అవకాశమేలేదు' అని తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ఆర్ ఎస్. ఆర్ రామమూర్తి గత శుక్రవారం యిక్కడ చెప్పారు

కేంద్ర గిడ్డంగి వారోత్సవ పందర్భంగా జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించిన పందర్భంగా మాట్లాడుతూ, తమధాన్యాలను గిడ్డంగులలో శాస్త్రీయ పద్ధతిలో నిల్వచేసుకోవడం ద్వారా గరిష్ఠ ప్రయోజనాన్ని పొందవచ్చు అలవాటును అలవరచుకోవాలని కలెక్టరు ప్రజల నుద్బోధించారు.

గిడ్డంగిలో ప్రస్తుతము 4 వేల ధాన్యపుబస్తాల నిల్వచేసుకునేందుకు మాత్రమే వీలు కల్పించబడినదని, మరింత వసతికై చూస్తున్నామని కేంద్ర గిడ్డంగి అధికారి శ్రీ జి. రామారావు చెప్పారు.

నాంపల్లి సత్రం గదిలో శవం

పోలీసుల దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 23: నగర పోలీసులు నిన్న నాంపల్లిలోని ఒక సరాయిలో ఒకశవాన్ని స్వాధీనపరచుకున్నారు

ఈ శవము ఎవరిదో గుర్తుపట్టుటకు సాధ్యపడలేదు శవమున్న గదిలోకి పోలీసులు తాళము బద్దలుకొట్టి ప్రవేశించవలసి వచ్చింది.

నగరవాసులలో తీవ్ర శోకాలుగురించి దర్యాప్తు చేసే సెంట్రల్ క్రైంబ్రాంచ్ వారు ఏదో దుర్మార్గము జరిగివుంటుందని భావిస్తున్నారు

పరీక్షనిమిత్తము శవాన్ని ఆస్పత్రికి చేర్చారు. దర్యాప్తు సాగుతోంది

శ్రీ ద్వారంవారి ఫిడేలు సంగీత కచేరి

చిత్తూరు, ఏప్రిల్ 11 చిత్తూరు శ్రీరామవిలాస సభవారు శ్రీరామనవమి ఉత్సవసందర్భము సమీపించి గాన కళాకోవిదులు శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారిని రప్పించి సాంతిసభామందిరంలో నిన్న శ్రీ నాయుడుగారి ఫిడేలు సంగీతం చేర్పాటు ఏర్పాటుచేసి జరిపించినారు

సంగీత కళాభిమానులు పెక్కండ్రు కచ్చేరికివచ్చియుండి విశేషగర్షితులు శ్రీ నాయుడుగారిసంగీతమును విని యానందించిరి. (స్వ వి.)

కువైట్‌లో పెనుతుపాను

20 మంది గాయాలు

కువైట్, ఏప్రిల్ 22 గత నూరు సంవత్సరాలుగా ఎన్నడూ కనీ వినీ ఎరగని పెనుతుపాను నిన్న రాత్రి కువైట్‌ను తాకినందున చాలా నష్టం సంభవించిందని, 20 మంది గాయపడ్డారని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ రాష్ట్రంగా పరిగణన

ఆంధ్రులంతా ఐక్యతతో పనిచేయాలని

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి హితవు

కర్నూలు, ఏప్రిల్ 23 "మన రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిన తర్వాత నియోగం, పంచదార, సిమెంటు యితర రాష్ట్రాలకు పరభరాసేయకలుగుతున్నాం ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ దివాళాకోరు కాదు అన్ని రాష్ట్రాలకు ఆదర్శరాష్ట్రముగా పరిగణింపబడుతుంది. అయితే ఐక్యతతో పనిచేస్తే బలపడుతుంది" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న యిక్కడ బహిరంగసభలో ఉద్ఘాటించారు

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు.

రాష్ట్రపతిగారు భారతీయులకే భారతుతో పరస్పర శాస్త్రీయాభివృద్ధికి పరస్పర సహకారంతో మెలిగినప్పుడే దేశం అన్నివిధాల అభివృద్ధి చెందుతుంది పొరుగురాష్ట్రాల అభివృద్ధిని కూడా మనం చూడాలి

కొందరికి కాళ్ళకలి కప్పటికీ హెచ్చుమంది కోరడంవల్ల శ్రీ వేంకటేశ్వరుని, శ్రీశైలమల్లికార్జునిని కృపవల్ల నేను తిరిగి ముఖ్యమంత్రి పదవి స్వీకరించడం జరిగింది

కర్నూలు శాసనసభ నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అల్లుల కనీభూషణను ఓడించినందుకు నాకు బాధగా వుంది, ఒక్కసారి కూడా బహిరంగసభ పెట్టలేని దురతి కర్నూలుపట్టణంలో కల్గిందంటే నాకు చాలా బాధ కల్గింది. ఐతే కాంగ్రెసు వారికి బుద్ధిచెప్పడము కూడా మంచిది.

కేవలము ఉపన్యాసాలు, పత్రికా ప్రకటనలవల్ల ప్రాజెక్టులు, పరిశ్రమలు రావాలంటే రాష్ట్ర మనుగడకూడా కలది ఐక్యతతో పని చేయాలి. విశాల దృక్పథంతో, విజ్ఞానంతో మన పనిని పూర్తి చేసుకోవాలి కాని కేవలం ప్రజలనుద్రేకపరచరాదు. 'కాస్త దూరదృష్టితో చూడాలి రాయలసీమలో ప్రభుత్వాన్ని అడిగేవారు కావాలి."

పెంజెంద్ర ప్రాథమిక పాఠశాల ప్రారంభం

గుడివాడ, ఏప్రిల్ 16: గుడివాడ తాలూకా పెంజెంద్ర పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల ప్రారంభోత్సవం ఆరోగ్యశాఖా మంత్రులు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ యిటీవల చేశారు. గ్రామస్థుల తరపున శ్రీ పి. నాగేశ్వరరావు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. శివరామకృష్ణ స్వాగతం చెప్పారు అనంతరం గ్రామంలో ఒక ఆసుపత్రి ఏర్పాటు చేయవలసిందని గ్రామస్థులు మంత్రిగారివినోరాలు సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ కూనంటి ఆంజనేయులు మాట్లాడారు మంత్రి గౌరవార్థం రేపటి విందిచ్చారు (స్వ వి)

DIA INVEST BERLIN
విదేశీ సంస్థ సహాయముతో మీరు చరిత్రమలు స్థాపించదలచారా
మాతోసంప్రదించండి
బ్రష్‌లు - బటన్లు
స్ట్రాబెర్రీలు - బిజిలు
బుర్రలు వగైరా తయారు చేయుట
NAVABHARAT ENTERPRISES
14-4/44 CHANUKYAPURI, NEW DELHI.

మీ ఫ్లూరెసెంటు దీపమునుండి సంపూర్ణమగు వెలుతురును పొందండి

ఫిలిప్స్ పోలియెస్టర్ బెలాస్ట్‌ను వాడండి



దీపానికి ఉన్న ప్రామాణిక బెలాస్ట్‌నకుగూడ వున్నది. కేవలం పోలియెస్టర్ బెలాస్ట్ మెరిస్తే దరకు అత్యధిక విలువను సమకూరుస్తుంది. మీ దీపానికి కావలసిన వాట్లేజీని బట్టి, హెచ్చుతగ్గులు లేకుండా అది అందజేస్తుంది. అందువలన మీ దీపమునుండి సంపూర్ణమగు వెలుతురును పొందగలుగుతారు

అంతేకాక కేవలం పోలియెస్టర్ బెలాస్ట్ మీ దీపపు శక్తిని సంరక్షించి-అంటే విద్యుత్‌ని పొదుపుచేసి-మొత్తంమీద డబ్బును ఆదాచేయగలదు కాలక్రమము పనిచేయుటకు నిర్మించబడిన ఈ చక్కనైన బెలాస్ట్‌ను ఏ 40 వాట్ల ఫ్లూరెసెంటు దీపములతోనైనను ఉపయోగించ వచ్చును



ఫిలిప్స్ పోలియెస్టర్ బెలాస్ట్‌నూ

PHILIPS

వీటిని మించినవి మరలేవు

తదితర పరికరములనే కోరండి — లాంపుహోల్డర్లు స్టార్టర్లు, స్టార్టరుహోల్డర్లు కార్యసఫలత, హెచ్చు ఆధా కొరకు

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

మృదువైన చర్మానికి
అమృతాంజన్ వారి
చల్లని బాధా నివారిణి

అనోలియం

పసిపిల్లలకుకూడా వాడవచ్చు
మంచి గుణమిస్తుంది



అనోలియం పెంచనే గుణమిచ్చు చల్లని పరిమ్రాత్త దివ్యౌషధం. అది మీ చర్మమునకు మంట కల్గించదు అయినా శక్తివంతమైన వస్తువులతో తయారవటంవల్ల మీకది పరమాల నొప్పులు, జలుబు, తలనొప్పులనుండి సంపూర్ణ విముక్తి చేకూరుస్తుంది. దమదుకారుతూ తడ్డుగా వుంటుంటేమో వన్న దిగులులేక మీరు అనోలియంను నిర్భయంగా వాడవచ్చు.

అనోలియం పిల్లల జలుబులు, దగ్గులకుకూడా అనువైనది

రాత్రివేళల్లో పిల్లలు జలుబుతోను, దగ్గుతోను కష్టపడుతూ పోతారు కడుకనేమంటి రొమ్ముకి కొద్దంత అనోలియం పర్దితే చాలు; కష్ట సంపదాన్ని తగ్గించి, కష్ట ప్రదమైన శ్వాసక్రియను క్రమపరచేందుకు తోడ్పడుతోంది. పిల్లలు హాయిగా నిద్రపోతారు. పెద్దవారేనరికి ఆరోగ్యంగా, కలకలాడుతూ కనబడతారు

అమృతాంజన్ లిమిటెడ్ మదరాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర బ॥ చవితి 1962 సం॥ ఏప్రిల్ 24 మంగళవారం
ము॥ చవితి ఉ, 9-10, జ్యేష్ఠ వ 12-34; వర్జ్యం రా. 8-42 ల 10-20 కు
బ॥ పంచమి ఏప్రిల్ 25 బుధవారం
ము॥ పంచమి వ 8-57, మూల వ 12-58, వర్జ్యం వ 11-20 ల 12-58, వర్జ్యం రా 10-33 ల 12-9 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
పొరులకు పని పేయకునిరి
పరాయణము పరమధర్మపథముల్ సెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర బ॥ చవితి
మంగళవారం

వర్తకుల కోర్కెలు

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్యవారు, రాష్ట్రంలోని వర్తకులు పారిశ్రామికులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి కొన్ని తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలలో ఆ కష్టాలను పరిష్కరించేందుకు తగు మార్గాలనుకూడా సూచించారు. ముఖ్యంగా అమ్మకం పన్ను విషయంలో ఈ సమాఖ్య చేసిన సూచన బాగుంది.

ఆర్థికవేత్తలు కూడా ఒక చోటకన్నా అధికంగా విధించే పద్ధతి అమ్మకపు పన్ను ఉచితమైంది కాదనే అంటున్నారు ప్రభుత్వాలు కూడా ఈ విషయాన్ని గుర్తించాయి. కాని అందుకు అనువైన సంస్కరణలను మాత్రం ప్రవేశపెట్టడం లేదు. అమ్మకం పన్నును ఏకస్థల నిబద్ధం చేసినట్లయితే, వర్తకులకు వీలుగా వుంటుంది ప్రభుత్వానికి వసూలు విషయంలో అంత కష్టం వుండదు. ఇందులో ఇన్నిలాభాలు వున్నా ఎందుకు ఈ పద్ధతిని ప్రవేశపెట్టడం ఆలస్యం అవుతున్నదో తెలియకుండా వుంది.

ఈ అమ్మకం పన్ను విషయంలో ఈ మధ్య చట్టాన్ని సవరించారుగాని, ఆ సవరణ చట్టం అసలు చట్టంకన్నా ఘోరంగా తయారయింది ముఖ్యంగా చెక్‌పోస్టుల పద్ధతి, అక్కడికి అక్కడే పన్నువిధించే ఏర్పాటు మొదలైనవి పరిపాలనా సౌలభ్యాన్ని పెంచేవి కాక, అవినీతిని అధికం చేసేవిగా వున్నాయి. ఒక చట్టాన్ని చేస్తున్నా లేక దాన్ని సవరిస్తున్నా, అవినీతినిఅరికట్టేందుకు అది ఉపయోగపడేట్లు చూచుకోవాలిగాని, అల్పఉద్యోగుల జులుం అధికం అయ్యేట్లు, చట్టంలోని సామాజికోద్దేశం భగ్నం అయ్యేట్లు చేసే పద్ధతులకు అందులో స్థానాన్ని కల్పించరాదు. ఈ దృష్ట్యా మన రాష్ట్రపు అమ్మకం పన్ను చట్టం ఎంతమాత్రం శుద్ధంగా లేదు. అందువల్ల వర్తకులు నానా కష్టాలను ఎదుర్కొనవలసివస్తుంది.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ఈ సమాఖ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ కొన్ని మాటలు చెప్పారుగాని, అవి పరిస్థితిని గమనించి చేసుకొనిచెప్పినట్టివిగా లేవు. వర్తకులు పన్ను సరిగ్గా కడితే ఏబాధా వుండదు అని వారు అన్నమాట మూకఉమ్మడి విమర్శగాను, వర్తకుల నిజాయితీని అనుమానిస్తున్నదిగాను వున్నది గాని, వారి కష్టనిష్ఠురాలను ఆలకించి వాటిని ఏవిధంగా పరిష్కరిస్తే బాగుంటుందో పరిశీలించేధోరణిలేదు ఇట్టి ధోరణివల్ల, ప్రభుత్వానికి వర్తక వాణిజ్య రంగాలకు మధ్య సయోధ్య దెబ్బతినిపోయే అవకాశం వుంది

విద్యుత్ సరఫరా విషయంలో కూడా ముఖ్యమంత్రి చెప్పిన సమాధానం అంత సంతృప్తికరంగా లేదు. నిరుడే ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేస్తే, ఏదో అయేదన్న అర్థం వచ్చేమాటలను వారు వాడటం సముచితంగా కన్పించదు. ఈ ఆలోచన, రెండో ప్రణాళికను, రాష్ట్రమునకు సంబంధించిన దానిని, నిర్మిస్తున్న సందర్భంలో ఉండవలసివుంది రెండో ప్రణాళికలో రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి అవసరాలు ఏమిటి, అందుకు మనం ఏమిచేస్తే బాగుంటుంది అని సరిగా అంచనావేసి ఆలోచనచేస్తే ఇప్పుడు ఈ బెడద ఏర్పడేదే కాదు అంతేగాక, అవసరం వున్నా లేకపోయినా, గ్రామాలకు విద్యుత్తును, రాజకీయకారణాలను పురస్కరించుకొని సమకూర్చడంవల్ల కూడా రాష్ట్రంలో ఇప్పుడు పరిశ్రమలకు సంబంధించినంతవరకు, ఇతరమైన ముఖ్యావసరాలకు సంబంధించినంతవరకు, కొరత ఏర్పడింది ఉన్న విద్యుత్తును జాగ్రత్తగా వాడుకొనే ఆలోచనతో పథకాలు వేసుకొని వున్నపక్షంలో ఇట్టి అవస్థను ఇప్పుడు ఎదుర్కొనవలసిన అవసరం కల్గేదికాదు. ఈసమస్య ఇట్లా ఏర్పడ్డానికి కారణాలు రాష్ట్ర ద్వితీయ ప్రణాళికలోనే వున్నాయి

రాష్ట్రప్రభుత్వం ఇప్పుడైనా ఈ సమస్యను పరిష్కరించేందుకు తగు ప్రయత్నం చేయగలదా అంటే, అటువంటి ఆశ ఏమీ కన్పించడంలేదు ధర్మల్ కేంద్రాలు పెంటవెంటనే నెలకొల్పితేనేగాని ఈ సమస్య ఇప్పటికి పరిష్కారం కాదు. అందుకు ప్రణాళికా సంఘం అనుమతిస్తుందో లేదో ముఖ్యమంత్రికే తెలియకుండా వున్నది. అట్టి సందర్భంలో కేంద్రము, ప్రణాళికా సంఘము ఈ రాష్ట్రాన్ని శీతకన్నుతో తిలకిస్తున్నాయన్న ఫిర్యాదు వచ్చిందంటే, దానికి ఇప్పుడు కినిసి లాభం లేదు. ఈ భావం ఏ ఒక్కరిలోనో వుంటే, అదిపాటికం అనుకోవచ్చు రెండు ప్రణాళికలు అమలుజరిగిన అనంతరం రాష్ట్రప్రజలలో, రాష్ట్రంలోని ముఖ్యమైనవర్గాలలో కల్గినభావం ఇది. ఇది ఆచరణలో తగు హామీ కన్పిస్తేగాని తొలగనట్టిది. రాష్ట్రప్రభుత్వం ఈ అనుమానాన్ని అల్పంగా గ్రహించి కొట్టిపారవేద్దామనుకుంటే లాభం లేదు. వర్తక సమాఖ్య ఈ విషయంలో చేసిన సూచనను ప్రభుత్వం గమనించడం ముఖ్యం. విద్యుచ్ఛక్తి సప్లయి విషయంలో ఏర్పడిన అత్యవసరపరిస్థితిని పరిశీలించి తగు పరిష్కారమార్గాన్ని సూచించేందుకు అధికార అనధికార సభ్యులతో ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించాలి

సముద్రగర్భంనుంచి అణ్వస్త్ర రాకెట్

అమెరికా ప్రయత్నం

న్యూయార్క్, ఏప్రిల్ 21: వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలేనని యీ వారంలో ప్రారంభించనున్న అమెరికా అణ్వస్త్రములతో కూడిన పోలారిస్ రాకెట్‌ను సముద్రంక్రింద నుంచి ఒక జలాంతరామి పాయంతో ప్రయోగించగలదని తెలుస్తోంది

కర్నూలు డాం తగాదా

అమెరికా కలుగజేసుకోదని గాల్‌బ్రైత్

డార్జిలింగ్, ఏప్రిల్ 23 కర్నూలు ఆనకట్ట విషయమై భారత్, పాకిస్థాన్ దేశాలమధ్య నున్న తగాదా శాంతియుతంగా పరిష్కరింపబడగలదనే ఆశాభావాన్ని అమెరికన్ రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రెయిత్ ప్రకటించారు

వారు నిన్న ఇచట పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ప్రపంచంలోని సమస్యలన్నింటినీ అమెరికాయే పరిష్కరించాలని భావించరాదని తెల్పారు

శ్రీ గాల్‌బ్రెయిత్ భారత హిమాలయ ప్రాంతాలలో 12 రోజులు పర్యటిస్తున్నారు

డార్జిలింగ్‌లోని భారీ ఎనుమతిపంట తేయాకు వుత్పత్తి, ఆర్థికాంశాలను స్వయంగా పరిశీలించటానికి తాముచిత్తగించ్చామని వారు తెలియచేశారు. భారతదేశానికి ఆర్థికరంగంలో స్వయం సమృద్ధిని సమకూర్చే చర్యలకు సహాయం చేయటానికి అమెరికా ఎంతో ఆసక్తి చూపుతున్నదని వారు తెల్పారు మేలు రకపు తేయాకును విస్తారంగా వుత్పత్తి చేసి- తమ సామర్థ్యంతో ఎగుమతి చేయటం భారత ఆర్థికాభివృద్ధికి అవసరమని వారు తెల్పారు

భారత పారిశ్రామిక విస్తరణ మూడు అంశాలపై ఆధారపడివున్నదని, అవి (1) భారత కర్మాగారాల విస్తరణ (2) తక్కువ వుత్పత్తి వ్యయం (3) ఎగుమతుల వృద్ధిఅని వారుతెల్పారు

గనుల రాయల్టీ రేట్లు హెచ్చింపు

పరిశీలనలో వున్నదని మాలవీయ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28. కొలుదారీ గనులవిషయంలో ప్రస్తుత రాయల్టీ రేట్లను పెంచే సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని అవిషయంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు జేకమంతటికీ వర్తింపబడతాయని, కేంద్ర గనులు, ఇంధనశాఖల మంత్రి, శ్రీ కె డి మాలవీయా నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు

ఒరిస్సా ప్రభుత్వం ముడి ఇనుము విషయమై ప్రారంభంలో ఎట్టి సూచన చేయలేదని, కాని తర్వాత రేటు పెంచాలని సూచించిందని, ఒరిస్సా ప్రభుత్వ సూచనలు, ఇతర రాష్ట్రాల సూచనలు పరిశీలింపబడుతున్నాయి మంత్రి తెల్పారు

మద్రాసు రాష్ట్రంలో నిర్బంధ ప్రాథమికవిద్య

శాసనసభల సమావేశంలో గవర్నర్ శ్రీ మేధీ వెల్లడి

మద్రాస్, ఏప్రిల్ 26:

"రాజకీయ సిద్ధాంతాలలో తేడాలు వుండవచ్చును. అయినా మీరంతా రాష్ట్ర పరిపాలన సాఫీగా జరిగే నిమిత్తము కృషి చేస్తున్నారనే విషయాన్ని గుర్తువుంచుకోవాలి అని రాష్ట్ర గవర్నరు శ్రీ విష్ణురామ్‌మేధీ అన్నారు.

ఇవాళ ఉదయం శాసనసభ, పరిషత్ సమష్టి సమావేశములో ప్రసంగిస్తూ వర్తమాన ఆర్థికసంవత్సరములో నిర్బంధ ప్రాథమిక విద్యను రాష్ట్రము అంతటా అమలు జరుపవున్నట్లు గవర్నరు వెల్లడించారు

ద్రవిడ మున్నేట్ర కజగము పక్షానికి చెందిన 50 మంది శాసనసభ్యులు, కాంగ్రెస్ పరిషత్ సభ్యులు గవర్నరు ప్రసంగానికి హాజరుకాలేదు గవర్నరుపదవికి అసమ్మతిగా తమ పార్టీ హాజరుగావడములేదని డి యం కె నాయకుడు చెప్పారు ఇంగ్లీషులో ప్రసంగము చేసినందుకు అసమ్మతిగా సోషలిస్టు సభ్యుడు శ్రీ కె అర్ వల్లశిలం సభనుండి నిష్క్రమించారు

తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో జరిగిన కృషిని సమీక్షిస్తూ ఇటీవలనే అంతమైన సంవత్సరంలో రు 4½ కోట్లు కేటాయించగా రు 50 కోట్లకు పైగా ఖర్చు అయినట్లు గవర్నరు తెలియజేశారు

గవర్నరు ఇంకా ఇలా చెప్పారు "వర్తమాన సంవత్సరానికి రు 55 కోట్లు కేటాయించబడింది ఇప్పుడు పనిజరుగుతున్న థోరణిచూస్తే పెట్టుబడి రు 60 కోట్లదాకా వుండవచ్చును అందువలన తృతీయ ప్రణాళిక లక్ష్యములు మౌలికగటయే గాక అధిగమనించగలమనే విశ్వాసముగూడా కలుగుతోంది ఐ ఇందుకు ఆదనముగా కొంత పాథమిక సంపత్తిని సమకూర్చుకొనుటకు క్రమపరచవలసివుంది 291 కోట్ల ప్రణాళికలో 190 కోట్లు కేంద్ర సహాయముగా నిర్ణయమైంది అందువలన మనమెంతో సేకరించుకోగల్గితే అంత ఎక్కువగా ప్రణాళిక అమలుజరుపుకోవచ్చును. ఆర్థిక విచారణ సంఘం తీర్పు ఫలితముగా రాష్ట్ర ఆదాయం స్థితి మెరుగైంది పాలీపై 2½ కోట్లు వృద్ధి అయింది అవసరాలు పెరుగుతున్నాయి అందుకుతగ్గట్టుగా మార్గాలను అన్వేషించాలి

గ్రామప్రజలను ఉత్సాహపరచి వారి సహకారం పొందినప్పుడే పెద్ద మొత్తాలు వెచ్చిస్తున్న ప్రణాళికా పథకాలవలన ప్రయోజనము లభిస్తుంది

రాష్ట్రంలో ఇటీవల అమలుజరిపిన పంచాయతీ సంస్కరణల ఉద్దేశ్యము ఇదే పంచాయతీ యూనియనులు పంచాయతీల కార్యక్రమాల అమలు బాధ్యతను స్వీకరించటానికి సంసిద్ధముగా వున్నందున భవిష్యత్ ఆశాజనకముగా వుంది

ఆహారోత్పత్తి విషయంలో ఆహారోత్పత్తి 9 లక్షల టన్నులు అధికమైంది ద్వితీయ ప్రణాళికాకాలంలో మొత్తము వుత్పత్తి 58 లక్షల టన్నులు అయింది తృతీయ ప్రణాళికాకాలంలో అదనముగా 16 లక్షలటన్నుల ఆహారోత్పత్తి చేయదలచాం. ఈ లక్ష్యము సాధించుటకు తీవ్రంగా కృషి జరుగుతోంది

జపాన్ సహకారముతో లోతుకు పోయి సముద్రాలలో చేపలు పట్టే పథకముఅమలుచేసేవిషయం పరిశీలనలో వుంది

విద్యుచ్ఛక్తి వుత్పత్తి విషయంలో కుంద్రా పాజెక్టు తుదిఘట్టములోవుంది తృతీయ ప్రణాళికలో 'మెట్టూరు టన్నెల్సు చేర్చారు 50 మిలియన్‌వాట్ శక్తివంతమైన నెవెలీధర్మల్ కేంద్రములో త్వరలో ప్రథమ వుత్పాదయంత్రము పని ప్రారంభిస్తుంది. వర్తమాన ప్రణాళికా కాలంలో గ్రామసీమలో చాలా భాగాలకు విద్యుత్ లభ్యమౌతుంది ప్రస్తుతము 1,37,000 చేల పంపుసెట్టులు పనిచేస్తున్నాయి, ఇవి సంఖ్యాభివృద్ధి కార్యక్రమానికి దోహదముగా వున్నాయి

ఈ సంవత్సరము కొత్తకాగితము కర్మాగారములో వుత్పత్తి ప్రారంభమవుతుంది మెట్టూరులో అల్యూమినియం కంపెనీ ప్రారంభమవుతోంది పారిశ్రామిక క్షేత్రంతో మిశ్రమములోహ కర్మాగారం, ఎరువుల కర్మాగారం మూడు చక్కెరఫాక్టరీల ఏర్పాటుకు రాయబారాలు నడుస్తున్నాయి నెవెలీగ్నైటుగూర్చి భారతదేశంలోను విదేశాలలోను జరిగిన పరిశోధనా ఫలితాలు సంతృప్తికరముగా వున్నాయి ఈ

సింగపూర్ ప్రధాని శ్రీలీ

భారతదేశానికి రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 సింగపూర్ ప్రధాని, శ్రీలీ క్వాన్‌యూ నేటి రాత్రి ఇచటికివచ్చారు వారిచట మూడు రోజులు అధికారపర్యటన కావించనున్నారు

వారు తమ పత్నుల అనుచరబృందంతో పతీపమేతంగా వచ్చిన శ్రీలీకి కొలంబిమూనాశాస్త్రియంలో కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రి, శ్రీమతి లక్ష్మీమీనన్, తదితరులు స్వాగతమిచ్చారు

ప్రధాని శ్రీ నెహ్రూతో తాము మలయేషియా సమస్యలను గూర్చి చర్చించనున్నామని శ్రీలీ పత్రికాప్రతినిధులకు వెల్లడిచేశారు

'మలయేషియా' ప్రణాళికనుగూర్చి తమ వుద్దేశాన్ని ప్రధానికి వివరిస్తారని ఒకరు ప్రశ్నించగా శ్రీలీ అవకాశంవస్తే తప్పక వివరిస్తామన్నారు ఈ ప్రణాళికవిషయంలో మధ్యప్రాచ్య రాజ్యాలకు ఎట్టి అభ్యంతరంవున్నట్లు తాము భావించటంలేదనివారు తెల్పారు

ఢిల్లీలో శ్రీలీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ప్రధాని శ్రీ నెహ్రూతో సమావేశమవుతారు

ప్రణాళికాసంఘసభ్యులతో చర్చించి వారు భారత తృతీయ ప్రణాళికా స్వరూపంతో పరిచయంచేసుకుంటారు వారు పార్లమెంటు, ఒఖ్లా పారిశ్రామిక ఎస్టేటులను సందర్శిస్తారు బిటన్ రాయబారిపర్ పాల్ గోర్ బూత్ ఇచ్చేవిందులో పాల్గొంటారు

బుధవారంనాడు శ్రీలీ కెయిరోకు ప్రయాణమై వెళ్తారు.

ప్రణాళికాకాలంలోనే కొత్త ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు వుపాది పడవచ్చును" అన్నారు.

సభ ముందుకువచ్చే వివిధ అంశాలను సమానంతోసమగ్రముగా చర్చించి పార్లమెంటరీ ప్రభుత్వము సాఫీగా నడుచుటకు తోడ్పడవలసిందిగా సభ్యులకు గవర్నరు విజ్ఞప్తి చేశారు

మైసూరు ప్రభుత్వమువారి సహకారంతో హోగెనకాల్‌లో పెద్దవిద్యుత్ వుత్పత్తి కేంద్రమును ఏర్పాటు చేయాలని మద్రాసుప్రభుత్వము యోచిస్తున్నదనిఅణువిద్యుత్ కేంద్రస్థాపనకు స్థలం కోసము అణుశక్తిమండలితోలూరుఉన్నతాధికారి సంఘం అన్వేషిస్తున్నారని కూడా తమ ప్రసంగములో గవర్నరు తెలియజేశారు

నిరాయుధీకరణ: దాని స్వభావం

శ్రీ రేమండ్ స్వింగ్

ఆధునిక సాంఘికవ్యవస్థలో మానవులు తలపెట్టినవాటిలో నిరాయుధీకరణచేయడం అతిక్లిష్టమైనపని అని పదేపదే అంటూండడం సబబుకాదు చరిత్రలో అన్నిదేశాల భద్రతకు వాటి వాటి జాతీయశక్తులమీద ఆధారపడి ఉంది ఈ శక్తిని విచ్ఛిన్నం చేసుకోవడమంటే భద్రతను ప్రమాదస్థితిలో పెట్టడమన్నమాట అణ్వాయుధాలు రావడంవల్ల ఈ ప్రమాదం విపరీతంగా హెచ్చింది ఇంతకంటె మరీ ప్రమాదకరమైనపనిచేయటంటే, నిరాయుధీకరణకు పూనుకొనకపోవడం ఎందుకంటే కంట్రోలులేని ఆయుధాల పోటీలవల్ల మహాఘోరంగా అణ్వాయుధ యుద్ధం విజృంభించే ప్రమాదం ఉన్నది

నిరాయుధీకరణలో ఉన్న అగోచర విషయాలను ఆయాప్రభుత్వాలు తెలుసుకోవలసిఉంది, తమ భద్రతకోసం అని ఏదనిచేస్తే క్షేమం ఉన్నదో, ఆ పని చేస్తే ప్రపంచం ఎలా ఉంటుందో అని ఊహించుకోవాలి ఆయా ప్రభుత్వాలు ఇవన్నీ గ్రహించుకొనడం ఇంకో పూర్తి కాలేదు కాని అది కాకుండానే నిరాయుధీకరణకు మార్గం ఏర్పడనున్నది ఈవారం జెనీవాలో అమెరికా నిరాయుధీకరణ సంధిసురించి మరీ వివరంగా చెప్పి, ఆ మార్గ రూపాన్ని చూపించింది

ఇంతకుముందు సోవియెట్ యూనియన్ సంపూర్ణ నిరాయుధీకరణకు ఒక పథకాన్ను ప్రతిపాదించింది వాటిలో చిత్తశుద్ధి మినహా అన్నీ ఉన్నాయి. అమెరికన్ ప్రతిపాదన చిత్తశుద్ధితో చేయబడిందని ఎవరైనా పరిశీలకులు అగౌరవపరచవచ్చు

రష్యా, అమెరికాల వాదోపవాదాలలో ముఖ్యాంశం తనిఖీ సమస్య పరిశీలనలు సోవియెట్ యూనియన్‌లో తనిఖీ చేయడానికి వీలుండాలని, లేదా వారు అక్కడ ఉండాలని, అలాగే అమెరికాతోనూ జరగాలని అమెరికా వాదం ఇలాగచేయడం గూఢచారి చర్యలకు జరపడానికి మేతగా సోవియెట్ యూనియన్ దానిని నిరాకరించింది గూఢచారి చర్యలు జరపడానికి కంటూ రష్యా శాశ్వతంలేని రీతిగా తనిఖీజరపగల పద్ధతిని ప్రతిపాదించడానికి ఇప్పుడు అమెరికా ప్రయత్నిస్తున్నది ఈ వారం జెనీవాలో అమెరికాకోసేసిన ప్రతిపాదనలో "ఒక దేశాన్ని మండలాలుగా విభజించి, ఒక్కొక్క మండలాన్ని తనిఖీ చేయాలి" అని ఉన్నది అన్నిమండలాలు పూర్తయేదాకకు తనిఖీజరుగుతుంది

దానినిగురించి అమెరికా పట్టుబడడం లేదు రష్యా ఇంతకంటె సంతృప్తి దానిని ప్రతిపాదిస్తే, అమెరికా పట్టనంటుంది

నిరాయుధీకరణతోపాటు, దానికి తనిఖీ చేసే అంతర్జాతీయ సైనికదళాన్ని నియమించాలని అమెరికా గట్టిగా కోరుతున్నది ఇదికూడా తనిఖీ అంతిగా ముఖ్యసమస్య, దానివల్ల శాంతికి భంగం ఉండకుండా చేసుకోవచ్చు. తద్విపరీతంగా, అమెరికన్ కార్యక్రమంలో మూడు అంశాలలో నిరాయుధీకరణ ఒక అంశం మాత్రమే; మిగతా రెండూ ఇవి. ఐక్యరాజ్యసమితిద్వారా శాంతి రక్షణ, యుద్ధప్రమాదం లేక అలజడి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి చర్యలు తీసుకోవడం

జెనీవాలో సంభాషణలు జరుపుతున్నవారికి కష్టంగా ఉన్న రెండు సమస్యలను కూడా అమెరికా పరిష్కార మార్గాలు చెప్పింది ఒకటి రైలు మీద ఏమిటికో ఒడంబడిక జరపడానికి పూర్వం ఇతరదేశాలకు అణ్వాయుధాలు లభించి ఉంటే వాటిమాట ఏమిటికో నిరాయుధీకరణ రెండవదశలో రైలుపాచేరి, తదనుగుణంగా ఆయుధాలు తగ్గించుకోవాలని అమెరికా సూచించింది. మొదటి దశ ప్రకారం ఈ ఒడంబడికలో రైలు మొదలైనవి చేర బిల్లులేదు.

అన్నివాదాలను అమెరికన్ ప్రతిపాదనలు తీర్చవు కాని, ఆయుధాల తగ్గింపు నిమిత్తం, జాతీయ యుద్ధాల నివారణ నిమిత్తం ఇంతవరకు చేయబడిన ప్రతిపాదనలలో కెల్లా ఎక్కువ ఉత్తమమైనవి

నబిపూర్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

ఇద్దరి మృతి: 17 గురికి గాయాలు

నూరత్, ఏప్రిల్ 22 ఇచటికి 75 కి మీ. దూరంలోనున్న నబిపూర్‌లోని నూలుమిల్లులో నేడు అగ్నిప్రమాదం సంభవించగా ఇద్దరు కార్మికులు మృతినొందారు, 17 మంది గాయపడ్డారు వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది

ఫ్యాక్టరీకి నిప్పంటుకోవటం చూసి ప్రతి శ్రేణిను పెలికితీయటానికి కొంతమంది పనివారు నియమింపబడ్డారు. వారిలో ఇద్దరు మంటలలో చిక్కుకొని ప్రాణాలు విడిచారు మిగతావారు గాయపడ్డారు

పాకిస్తాన్‌కు భారత అధిక్షేపణ పత్రం

విదేశాంగ శాఖకు అందజేసినట్లు ప్రకటన

గ్వాలపిండి, ఏప్రిల్ 22 చిట్టగాంగ్ వద్ద కర్ణఫులిడామ్‌ను ప్రారంభించడంద్వారా భారత సరిహద్దును పాకిస్తాన్‌లో కలుపుకొన్నందుకు నిరసనగా భారతప్రభుత్వం పంపిన అధిక్షేపణ పత్రాన్ని భారత రాయబార కార్యాలయంవారు గత గురువారం నాడు పాకిస్తాన్ విదేశాంగ శాఖవారికి అందజేశారని తెలుస్తోంది

ఈ డామువల్ల భారతప్రాంత మీదే పాకిస్తాన్‌లో కలవలేదని పాకిస్తాన్ యిచ్చిన సమాధానాన్ని భారత ప్రభుత్వం తిరస్కరిస్తూ ఈ పత్రాన్ని పంపింది

విశాఖజిల్లా కాంగ్రెస్ సభలో ఉభయవర్గాల ఘర్షణ

పరిషత్ అధ్యక్షుని ఎన్నికకు అభ్యర్థి నిర్ణయంపట్ల విభేదాలు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 28 విశాఖపట్నంజిల్లా పరిషద్ అధ్యక్షుని ఎన్నికకు పోటీచేసేందుకు అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకై నేటి ఉదయము జరిగిన కాంగ్రెసువాదుల సమావేశంలో పాలేసులున్నప్పటికి విద్యామంత్రి శ్రీ పి వి జి రాజు వర్గంవారిగ శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు వర్గంవారు ఘర్షణపడ్డారు

జిల్లాపరిషత్ అధ్యక్షుని ఎన్నిక నేటి సాయంత్రము 3 గంటలకు జరుగవలసివున్నది జిల్లాపరిషత్ అధ్యక్ష పదవికి పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ప్రజేక్ కాంగ్రెస్ సంఘము శ్రీకాకుళం జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పెండిహూర్మన్నను పరిశీలకుడుగా యిక్కడికి పంపినది అభ్యర్థిని ఎంచుకునేందుకై గతసాయంత్రం జరిగిన కాంగ్రెసువాదుల ప్రథమ సమావేశము అసంపూర్ణంగా వాయిదా పడింది గత ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను వ్యతిరేకించి, వారిని ఓడించడమ్వారా కాంగ్రెసుపై తిరుగుబాటుచేసిన స్వతంత్రసభ్యులుకూడా యీ సందర్భంలో ఓటుచేసేందుకు అనుమతించబడాలని, అధ్యక్షుపదవికి పోటీచేయదలచిన శ్రీ పి వి జి రాజవర్గం అభ్యర్థి, ఆ అభ్యర్థి పక్షం సభ్యులు కోరారని, ఇందుకు సాగపోదారులవర్గం సభ్యులు అక్షేపించారని తెలిసింది

అనంతరం సమావేశం వాయిదా పడింది పరిశీలకుడు రాష్ట్రకాంగ్రెసు సంఘానికి యీ విషయాన్ని తెల్పి, వారి అభిప్రాయమును తెలుసుకుంటారని తెలుస్తోంది

పని పోయిందిచ్చారు

ఇవాళ ఉదయం సమావేశము ప్రారంభమైనప్పుడు తిరిగి ఇదే అంశము లేవదీయబడింది సాగిసోదరులకు వ్యతిరేకవర్గానికి చెందిన శాసనసభ్యుడు శ్రీ కె అప్పుడదొర మైక్రోఫోనును తొలగించివాడని ఫిర్యాదు చేయగా మున్సిపల్ చేర్మన్ శ్రీ బాబ్జీరావు అందుకు తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేశారు దాంతో సభలో గల్లంతు ప్రారంభమైంది భీమునిపట్నం పంచాయతీ అధ్యక్షుడి చొక్కా చినిగిపోయింది సభ నానాదారభగానూ అంతమయింది పరిశీలకుడు ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించకనే సభ వాయిదా పడిపోయింది

పార్టీ మీటింగ్‌కు పోలీసులుకూడా వచ్చినట్లు తెలుస్తోంది శాసన సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ పోలీసులను ఎవరు పిలిచారో తనకు తెలియదని అన్నారు. ఈయన పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఒకరు శ్రీ పి. వి జి రాజు సాయంత్రము మీటింగ్‌కు వస్తారని కూడా శ్రీ శ్రీరామమూర్తి తెలియజేశారు

పెద్దూరి రైల్వేస్టేషన్‌కు కరెంటు సప్లయి

పెద్దూరి, ఏప్రిల్ 28: పెద్దూరి రైల్వే స్టేషనుకు కరెంటు సప్లయిచేయటానికి పెద్దూరి పంచాయితీ అధ్యక్షుడు ఆర్ ఎస్ రామకృష్ణారెడ్డి ఈనెల 17-వ తేదీన ప్రారంభోత్సవం చేశారు

సిరాయుధీకరణ: దాని స్వభావం

ఆధునిక సాంఘికవ్యవస్థలో మానవులు తలపెట్టినవాటిలో నిరాయుధీకరణచేయడం అతిక్లిష్టమైనపని అని పదేపదే అంటూండడం సబబుకాదు చరిత్రలో అన్నిదేశాల భద్రత వాటి వాటి జాతీయశక్తులమీద ఆధారపడి ఉంది ఈ శక్తిని విచ్ఛిన్నం చేసుకోవడమంటే భద్రతను ప్రమాదస్థితిలో పెట్టడమన్నమాట అణ్వాయుధాలు రావడంవల్ల ఈ ప్రమాదం విపరీతంగా హెచ్చింది ఇంతకంటె మరీ ప్రమాదకరమైనపనిచేయటంటే, నిరాయుధీకరణకు పూనుకొనకపోవడం ఎందుకంటే కంట్రోలులేని ఆయుధాల పోటీలవల్ల మహాఘోరంగా అణ్వాయుధ యుద్ధం విజృంభించే ప్రమాదం ఉన్నది

నిరాయుధీకరణలో ఉన్న అగోచర విషయాలను ఆయాప్రభుత్వాలు తెలుసుకోవలసిఉంది, తమ భద్రతకోసం అని ఏదనిచేస్తే క్షేమం ఉన్నదో, ఆ పని చేస్తే ప్రపంచం ఎలా ఉంటుందో అని ఊహించుకోవాలి ఆయా ప్రభుత్వాలు ఇవన్నీ గ్రహించుకొనడం ఇంకో పూర్తి కాలేదు కాని అది కాకుండానే నిరాయుధీకరణకు మార్గం ఏర్పడనున్నది ఈవారం జెనీవాలో అమెరికా నిరాయుధీకరణ సంధిసురించి మరీ వివరంగా చెప్పి, ఆ మార్గ రూపాన్ని చూపించింది

ఇంతకుముందు సోవియెట్ యూనియన్ సంపూర్ణ నిరాయుధీకరణకు ఒక పథకాన్ను ప్రతిపాదించింది వాటిలో చిత్తశుద్ధి మినహా అన్నీ ఉన్నాయి. అమెరికన్ ప్రతిపాదన చిత్తశుద్ధితో చేయబడిందని ఎవరైనా పరిశీలకులు అగౌరవపరచవచ్చు ఇతరదేశాలకు అణ్వాయుధాలు లభించి ఉంటే వాటిమాట ఏమిటికో నిరాయుధీకరణ రెండవదశలో రైలుపాచేరి, తదనుగుణంగా ఆయుధాలు తగ్గించుకోవాలని అమెరికా సూచించింది. మొదటి దశ ప్రకారం ఈ ఒడంబడికలో రైలు మొదలైనవి చేర బిల్లులేదు.

అన్నివాదాలను అమెరికన్ ప్రతిపాదనలు తీర్చవు కాని, ఆయుధాల తగ్గింపు నిమిత్తం, జాతీయ యుద్ధాల నివారణ నిమిత్తం ఇంతవరకు చేయబడిన ప్రతిపాదనలలో కెల్లా ఎక్కువ ఉత్తమమైనవి

లేఖలు

డి బి. కె. రైల్వేలైను: రైతుల ఇక్కట్లు

ఆర్యా, విశాఖపట్టణం జిల్లా పెంగరపర్తిపోట తాలూకాలో క్రొత్తగా నిర్మించుచున్న డి బి కె రైల్వేలైను వల్ల ప్రజలకు సామాన్య రైతులకువాళ్ళకి తీరనటువంటి అన్యాయము జరుగుతుంది.

ఇప్పటికి రెండు సంవత్సరములనుండి యీ రైలుకోడ్డుకు కొనబడిన భూములను గవర్నమెంటు యంక్వైరీచేసినటుగా తెలియుచున్నది అయినప్పటికి, ఏ ఏ గ్రామాల తాలూకు-ఎంతేమంది రైతుల పట్టా-ఎంత ఏకీర్ణంగల మెటుపల్లం భూములు స్వాధీనం చేసికొన్నదీ ఇంత వరకూ ఏ రైతుకూ తెలియకుండా యున్నది

రైల్వే అధికారులు వారికైనకు కొనబడిన భూములకు హద్దులులేకుండా వారి చిత్తానుసారం, పంటభూములను, పంట కాలువలను, పల్లికు రస్తాలను తప్పివేస్తూ యీ ప్రాంతంలో నున్న ప్రజానీకానికి బయటకు పోవుటకుగూడా తోవలులేకుండా ఆ చేక యిబ్బందులకు గురిచేస్తూయున్నారు ఈ యిబ్బందులుగురించి స్థానిక రెవిన్యూ అధికారులవద్ద రైతులు ఎంత చెప్పకొన్నప్పటికీ, తదితీతీలేకుండా రైల్వే అధికారులకు మద్దతు యిస్తూ రైతులకు రక్షణ లేకుండా చేస్తూయున్నారు

నిరాయుధీకరణపై మాస్కోలో ప్రపంచరాజ్యాలసభ ఏర్పాటు

చైనా భారతదేశాలకు స్థానం

75మందితో భారతప్రతినిధివర్గాన్ని పంపేసన్నాహాలు

మాస్కో-పెకింగ్ విభేదాల రంగుతేలే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

నిరాయుధీకరణ సమస్యపై చర్చలకు జులై 9-నుంచీ మాస్కోలో ఒక ప్రపంచమహాసభ జరగబోతోంది. భారత్, చైనాల ప్రతినిధులు కూడా పాల్గొనే మహాసభలో, ప్రపంచానికి యుద్ధప్రమాదం లేకుండా చేసే సందర్భంలో తాము అనుసరిస్తున్న విధానమే నిష్పాక్షిక దేశాలవారికీ, కమ్యూనిస్టుకూటములోని అధికసంఖ్యాకులకూ ఆమోదయోగ్యమని ఋజువుచేయగల అవకాశం సోవియట్ రష్యాకు లభించగలదని ఎంచబడుతున్నది

ప్రస్తుతం జినీవాలోనూ, అంతకు ముందు ఇతరత్రాకూడా నిరాయుధీకరణం వగైరా సమస్యలపై జరుగుతూ వుండిన చర్చలను చైనా తీవ్రంగా విమర్శించి వుంది ఈ చర్చలు, సంప్రతింపులలో తాము పాల్గొంటే తప్ప వీటి పర్యవసానాలు తనకు అంగీకార యోగ్యం కావని చైనా ప్రకటించింది

కాని రష్యా 'సత్వర సంపూర్ణ పార్శ్వతిక నిరాయుధీకరణం కోసం' అంతర్జాతీయ చర్చలు, సంప్రతింపులలో పాల్గొంటున్నది

కాబట్టి జరగబోయే మహాసభలో ఈ రెండు దేశాలూ కూడా తమ తమ విధానాలకు ఎక్కువమంది మద్దతును పొందటానికి తీవ్ర ప్రయత్నం చేయగలవనీ, రెండింటికీ బాగా ఘర్షణ జరగగలదనీ భావించబడుతోంది

నిరాయుధీకరణ గురించి మాట్లాడటానికి ముందు కలసవిధానాన్ని అంతం చేయటం ముఖ్యమనికూడా రెండవ వాదం. ఈ విషయంలోకూడా రష్యా దృక్పథం వేరుగావుంది భారతదేశంకూడా ఈ వాదాన్ని అంగీకరించలేదు. అందుచేత మహాసభ దీనినికూడా తిరస్కరించగలదని పరిశీలకుల అభిప్రాయం

మహాసభకు సన్నాహాలుచేసే సంఘంలో ప్రాతిపదిక దేశాలలో ప్రసిద్ధులైనవారు వుండగలరని తెలిపింది భారతదేశంలో ఏర్పడిన సన్నాహ సంఘం దాదాపు 75 మంది ప్రతినిధులను మహాసభకు పంపే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ లోనూ, పార్లమెంటులోనూ ప్రముఖులైన వివిధ దృక్పథాలవారిని ప్రతినిధులుగా చేర్చ

మాస్కో ఫ్రెండ్‌షిప్ యూనివర్శిటీ

భారత విద్యార్థులు 42 మంది ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: మాస్కో ఫ్రెండ్‌షిప్ యూనివర్శిటీలో వివిధ పాఠశాల, శాస్త్రీయాంశాలలో శిక్షణ పొందటానికి కేంద్ర శాస్త్రీయ, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఎన్నికమితి 34 మంది భారతీయ విద్యార్థులను శాస్త్రీయంగా ఎన్నిక చేసింది. ఈ విశ్వవిద్యాలయంలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలకు చెందిన 1300 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

విద్యా మంత్రిత్వశాఖ ఎన్నికసమితి ఆ విశ్వవిద్యాలయంలో భూగోళశాస్త్రం, గణాంక, ఆర్థికశాస్త్రాలు, రష్యన్ భాషలలో శిక్షణకు 8 మంది విద్యార్థులను ఎన్నిక చేసింది.

భారత అభ్యర్థుల ఎన్నికలో పాయకపడటానికి ఆ విశ్వవిద్యాలయం పుపాధ్యక్షుడు ప్రొ. పి. డి. ఎర్జిన్ భారతదేశానికి వచ్చారు. వారి వివరాలను వెల్లడిచేశారు వారు రేపు మాస్కోకు బయల్దేరుతున్నారు

గుంటూరు న్యాయవాద సంఘ కార్యవర్గం

గుంటూరు, ఏప్రిల్ 17 గుంటూరు న్యాయవాది సంఘమునకు నూతన సంవత్సరానికి శ్రీపదాల కోటయ్యశాయుడు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు, కొంపల్లి నాగేశ్వరరావు, పాంబిరెడ్డి, కార్యదర్శులు

సంఘ సర్వసభ్య సమావేశము నిన్న మధ్యాహ్నం సంఘ కార్యాలయంలో జరిగింది (స్వ వి.)

న్యూయార్కులో ఉష్ణాధిక్యత

న్యూయార్కు, ఏప్రిల్ 22: 1902 లో 84 డిగ్రీలు ఫారన్‌హీటు ఉష్ణోగ్రత వచ్చిన యీ నగరంలో అటుతర్వాత యెప్పుడూ ఇంతకంటే హెచ్చువేడిమి సంభవించలేదుటగాని యీసారు పంతగ గత ఆదివారంనాడు 85 డిగ్రీల ఫారన్‌హీటు వేడిమివున్నది ఇలాంటి గాల్పులూ వేడిమీ యింతవరకూ మిక్కిలి నష్టము లేదు.

యుద్ధం జరుగుతోంది

మహాసభ ప్రారంభమయే ముందు ప్రపంచ శాంతిమండలిలో చురుకుగా పాల్గొనే ఆసియా ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, ఈ మహాసభలో తాము వహించవలసిన వైఖరిని గురించి చర్చించుటకు వేరేసమావేశం కావచ్చునని కూడా అనుకుంటున్నారు

పెంట్లపల్లిలో విద్యుద్దీపములు

పెంట్లపల్లి, ఏప్రిల్ 16: కొల్లాపురంతాలూకా పెంట్లపల్లి గ్రామంలో విద్యుద్దీపములకు ఈ నెల 15 వ తేదీన శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు (ఎం. ఎల్ సి) ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా సార్వంచ శ్రీ వి. శేషగిరిరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

పట్టణాలలో ధోబీఖానాలు

రాష్ట్ర రజకసేవాసంఘం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 18 రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో వెంటనే ధోబీఖానాలను నిర్మించేటట్లు చూడాలనీ, విజయవాడలో వలతూలల ధోబీఖానాలు ఏర్పాటయ్యేవరకు తమ సంఘీయులకు పురోలకసంఘం ఆటంకం కలుగచేయనీయరాదనీ ఆంధ్రరాష్ట్ర రజక సేవా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

ఇక్కడకు ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వచ్చినసందర్భంలో సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ చించినాడ మీరయ్య అధ్యక్షతన రాయబారవర్గం ఆయనను కలుసుకొని వినతిపత్రం సమర్పించింది తమ సంఘీయులకు పట్టణ ప్రభుత్వ కార్యక్రమంలోని ఆశాదిమంచీ ఉన్నత్వాము భూములకు పట్టాల నిప్పించవలసినదనీ, ఉద్యోగాది పదుపాయాల విషయంలో తమను వెనుకబడినజాతిగా పరిగణించాలనీకూడ కోరారు అన్ని వృత్తులవారికీ దామాషాప్రకారం ధనం కేటాయించినట్లే తమకుకూడ కొంత సొమ్మును ప్రత్యేకించాలన్నారు

విజ్ఞప్తి నిపానుభూతితో పరిశీలించితగు చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు రజకసేవా సంఘం కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావు చెప్పారు (స్వ.వి)

పార్లమెంటరీ విధానానికి ఉజ్వల భవిష్యత్తు

ప్రజల విద్యాభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని శ్రీ మీనన్

బొంబాయి, ఏప్రిల్ 22:

"దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు కేవలం సక్రమమైన విద్యమీద ఆధారపడివున్నది. విద్యావంతులు అయిన ప్రజలు ఎన్నుకోవడంవలననే మంచిదే అవనీండి, చెడ్డదే అవనీండి ప్రభుత్వమనేది ఒకటి ఈ విధానంలో రూపొందుతున్నది" అని పార్లమెంటరీవిధానం: దాని భవిష్యత్తు అనే ఉపన్యాసగోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ చెప్పారు.

అమర హిందూమండలివారి ఆస్థాన జరిగిన ఈ గోష్ఠిలో ప్రసంగిస్తూ "పార్లమెంటరీ విధానంలో ప్రతివ్యక్తికీ పరిపాలించే అర్హత వున్నదనే భావించాలి. అంచేత పార్లమెంటు అనేది ప్రజా సమ్మతిమైన న్యాయం చేయడానికి అధికారంలోకి వస్తుంది విజ్ఞానికి పరిపూర్ణ సత్యము అనేది ఎక్కడా వుండదు. పరిస్థితులు-కాలముబట్టి వస్తు పరించి పార్లమెంటు చర్యలను గ్రహించాలి ఒక్కొక్కసారి పట్టుబడ్డమైన న్యాయం చేయడం న్యాయ మే కాకపోవచ్చును అటువంటప్పుడు పార్లమెంటు మూర్ఖాలనే మార్చుతుంది" అని చెప్పారు శ్రీ మీనన్.

పార్లమెంటు ప్రజల తరపున పని చేస్తూ వున్నప్పటికీ ప్రతీ దృష్టిగూడా అది అంగీకరించలేదు" అలాగే ప్రతీదానికి ప్రజలు ప్రభుత్వానికి అడ్డుపడుతూవున్నారా పార్లమెంటు పనిచేయలేదు చట్టం ప్రతిపాదనచేసి, అది ఆమోదించేలోపున అనేకమార్పులు పొందడానికి గల కారణం ప్రజా ప్రాబల్యంవల్లనే అని శ్రీ మీనన్ అన్నారు

ప్రజాస్వామ్యవిధానంలో పార్టీలు తప్పనిసరి ఎందుకంటే వ్యక్తులూ సమిష్టి సంస్థలో వుంటేతప్ప రాణించలేదు" అన్నారాయన.

తెల్ల అణాకాసులు చెల్లుతాయి

హైదరాబాదు, ఏప్రిలు 22: ఆంధ్రదేశంలో చాలాచోట్ల ముఖ్యంగా విశాఖపట్నంలో తెల్ల అణాకాసులు (రాగివిశేల మిశ్రమలోహం) చెల్లకపోవడంతో ఎవరూపుచ్చుకోడం మానేస్తున్నారని తెలుస్తోంది కాని యీ అణాకాసులు చెల్లుతాయి ఇబ్బందిగలవారెవరేనా తమకు దగ్గరగా వున్న ట్రెజరీ లేదా సబ్‌ట్రెజరీలో వీటిని మార్చుకోవచ్చును

స్థానిక సిబ్బందికి అకౌంటు టెస్టు

హైదరాబాద్, ఏప్రిలు 21 విజయవాడ, గుంటూరు, చిత్తూరు, కర్నూలు మరియు విశాఖపట్నం కేంద్రాలలో మే నెల 17, 18 తారీఖులలో స్థానిక కార్యాలయాల సిబ్బంది (లోకల్ బాడీస్)కి అకౌంటుపరీక్ష జరుగుతుంది తదితర వివరాలకు అభ్యర్థులు ఆంధ్రా గెజిటు చూసుకోవాలి.

మాజీ నేరస్థుని ఆత్మహత్య

కొన్ని వివరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22 నక్కా బాగయ్యఅనే మాజీ నేరస్థుడు ఈ నెల 19 వ తేదీన గుంటూరులోని రనూల్ పేట పోలీసుస్టేషన్ చేరువలో నున్న బావిలోదూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఇక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

గుంటూరు టౌన్‌లో పురపాలక సంఘ కార్యాలయానికి ఎదురుగావున్న రిక్షా స్టాండ్‌వద్ద బాగయ్య, మరో నేరస్థుడు షేక్ మస్తాన్ ఇద్దరూ నిద్రపోతుండగా ఒక హెడ్ కానిస్టేబుల్, మరొక పోలీసు కలసి వారిని లేపి బాగయ్య ఒక దొంగతనం కేసులో ఇరుక్కుని వున్నాడు అరెస్టుకోసం పోలీసులు గాలిస్తున్నారు వెంటనే పోలీసులు కానిస్టేబుళ్లు పట్టుకొని రనూల్ పేట పోలీసుస్టేషన్‌కు తీసుకుపోయారు. పోలీసుస్టేషన్ ఆవరణలో ప్రవేశించగానే బాగయ్య హఠాత్తుగా పరిభాగం కాంపౌండ్‌లోకి, పరిభాగం పెరుపలో వున్న బావివద్దకు పరుగెత్తుకొనివెళ్ళి అంగులో దూకేశాడట అతనిని రక్షించడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయినాయి.

అనపర్తిజిల్లా మేజిస్ట్రేటు (గుంటూరు) దర్యాప్తు ప్రారంభించారు.

నెహ్రూ-మహేంద్ర చర్చలు సఫలం:

ఉభయదేశాల స్నేహాభివృద్ధి: రాష్ట్రపతి, నేపాల్ రాజు ఆశాభావం

పోచంపల్లికి విద్యుత్ సప్లయి

ఎ. సి. సుబ్బారెడ్డిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 21 ఇరిగేషన్ విద్యుత్ శాఖలమంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి 18వ తేదీన ఆచార్య వినోబాభావే భూదానోద్యమము ప్రారంభించిన మొదటి భూదాన గ్రామం పోచంపల్లిలో విద్యుత్ సరఫరాకు ప్రారంభోత్సవము చేశారు.

భూదానమునకు మొదట దానము చేసిన శ్రీ వి. రామచంద్రారెడ్డి మంత్రికి స్వాగతము చెప్పారు.

ఈ సందర్భమున పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ తృతీయ ప్రణాళికా కార్యక్రమంక్రింద తెలంగాణాలో ప్రతిజిల్లాలో సంవత్సరానికి 25 గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయనున్నట్టు మంత్రి తెలియజేశారు.

"ఒక్కసారిగా గ్రామాలన్నింటినీ అభివృద్ధి చేయడము ప్రభుత్వానికి సాధ్యముకాదు గ్రామాలలన్నీ అభివృద్ధి అవటానికి క్రాంతికాలంపడుతుంది అందువలన ప్రభుత్వము కేటాయించే దవమును అర్థికాభివృద్ధి నిమిత్తము ప్రజలు సద్వినియోగము చేసుకోవాలి" అని శ్రీ సుబ్బారెడ్డి కోరారు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి ఎస్ రెడ్డికూడా మాట్లాడారు. జూలూరి గ్రామంలో విద్యుద్దీపాలు సరఫరాకు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

లోక్ సహాయకసేన శిక్షణశిబిరం

ప్రజలలో అనాసక్తి తగ్గిందని ప్రభుత్వం ఒప్పుకోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 12 లోక్ సహాయక శిక్షణ శిబిరాలలో ఇకనుంచి 525 మందికి తక్కువకాకుండా చేర్చుకోవాలని అందుకు తగుచర్యలు తీసుకోవాలని రెవెన్యూఅధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆజ్ఞాపించింది.

శిక్షణశిబిరం మొత్తం 80 రోజులు నిర్వహించబడుతుంది. శిబిరాలలో శిక్షణ పొందడానికి ప్రారంభదశలో ప్రజలు ఆసక్తి చూపించారని, కాని ఇటీవల అంత ప్రోత్సాహకరంగా పాల్గొనటంలేదని ప్రభుత్వ ప్రతినిధి కొకరు తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా శిక్షణపొందే వారిసంఖ్య తిన్నగా తగ్గిపోయిందని కొన్ని రాష్ట్రాలలో ఈసంఖ్య చాలా తగ్గిపోయిందని ఆయన తెలియజేశారు

లోక్ సహాయకసేన శిక్షణ శిబిరసలహాసంఘం ఇటీవల సమావేశమయి నప్పుడు శిబిరాల నిర్వహణ ఎంతవరకు ప్రయోజకరంగా వున్నదనే విషయాన్ని పరిశీలించి 525 మందిని పూర్తిగా చేర్చుకుని శిబిరాన్ని నిర్వహించాలని సూచించారు

శిబిరంలో చేరడానికి ప్రభుత్వోద్యోగులకుకూడా అవకాశ మివ్వాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

ఆస్ట్రేలియాలో భారత ఉద్యోగి దుర్మరణం

సిడ్నీ, ఏప్రిల్ 22 కాన్బెర్రాలోని భారత వ్యాపార ప్రతినిధి కార్యాలయంలో ఉద్యోగి అయిన జగ్జిత్ సింగ్ హోరా నేడు కారు ప్రమాదానికి లోనై మరణించారు. ఈయనకు 37 ఏండ్లు, భార్య, ఇద్దరు బిడ్డలతో ఈయన స్వంతకారులో ఎక్కడికో వెడుతూండగా కారు తల్లక్రిందులై పడిపోయింది భార్య, బిడ్డలూ గాయపడ్డారు

మునమర్రులో విద్యుద్దీపాలు

మూరుపేడు, ఏప్రిల్ 10 — మునమర్రులో పంచాయతీవారు ఏర్పాటు చేసిన విద్యుద్దీపములకు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ తోట మునీశ్వరరావు ఈనెల 5 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

సరిహద్దులలో అశాంతిని అరికట్టగలమని నెహ్రూ హామీ ఇచ్చినట్లు మహేంద్ర ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, నేపాల్ రాజు మహేంద్ర నేటి రాత్రి ఒక విందులో ప్రసంగిస్తూ శ్రీ మహేంద్ర ప్రధాని శ్రీ నెహ్రూతో జరిపిన చర్చల పర్యవసానంగా భారత్-నేపాల్ మధ్య సంబంధ బాంధవ్యాలు మరింత సన్నిహితం కాగలవనే ఆశాభావాన్ని ప్రకటించారు.

మహేంద్ర విడిగా విలేఖరులతో గోష్ఠి జరుపుతూ శ్రీ నెహ్రూతో తానుజరిపిన సంప్రతింపులు ఫలప్రదమైనవని, ఉభయదేశాలమధ్య సంబంధాల వృద్ధికి చట్టసమ్మతమైన చర్యలన్నింటినీ తీసుకొనగలమని జవహర్ హామీ ఇచ్చివున్నారని తెలియజేశారు.

రాష్ట్రపతి ప్రసాద్ గౌరవార్థం ఆశోకా హోటల్‌లో నేపాల్ రాజు విందుచేశారు. ఆ సందర్భంలో మహేంద్ర ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూతో తానూ సంభాషణలు జరిపి సన్నిహితులు సుహృద్భావ వాతావరణంలో పరస్పరం అభిప్రాయాలు వెలిబుచ్చుకొన్నామని అన్నారు ఉభయదేశాల మధ్య ఇటీవల అభిప్రాయ భేదాలకు కారణమైన అంశాలు తొలగించబడినవనే విశ్వాసంతో, సంప్రదాయ సిద్ధమైన మైత్రి సద్భావాలు పెంపొందగలవనే ఆశాభావంతో తాము నేపాల్‌కు తిరిగి వెడుతున్నామని అన్నారు.

డాక్టర్ ప్రసాద్ సమాధానమిస్తూ నేపాల్-భారత దేశాలమధ్య గల చిరకాలమైత్రిలో కొద్దిపాటి భంగంకలిగితే అధునిక కరణలలో ఇట్టిది సంభవమేనని గ్రహించుకుపోవచ్చునని, అయినా మైత్రి పరిరక్షించబడేందుకే కాక వృద్ధిగావించబడేందుకు సతతం అప్రమత్తులమై వుండాలని హితవుచెప్పారు

ఉభయదేశాలూ సుహృద్భావం ప్రదర్శించి, ప్రజల సంక్షేమమే మనపాలాకాంక్షించే పక్షంలో ఎట్టి అవరోధాలనైనా తొలగించ వీలవుతుందన్నారు.

నెహ్రూ, మహేంద్రల మధ్య సద్భావ వాతావరణంలో జరిగిన సంప్రతింపుల ఫలితంగా ఉభయ దేశాలమధ్య సామ్యాన్ని హెచ్చించి, సహకారం పెంపొందగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ఉభయ దేశాలమధ్య సహకారం పెంపొందగలదన్నారు కూడా ప్రపంచ శాంతిరక్షణలో, ప్రపంచ ప్రజానీకం అభ్యుదయానికి జరిగే కృషిలో కూడా సహకారం వృద్ధిచెందే అవకాశాలు కావరవడం శుభోదర్కమన్నారు.

ఇక్కడి నేపాల్ రాయబార కార్యాలయంలో మహేంద్రరాజు ఇంతకుముందు విలేఖరులతో గోష్ఠి జరిపారు. ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ ఉభయదేశాలమధ్య కొన్ని అపార్థాలు చెలరేగినమాట నిజమేనని, నేపాల్ ఆలవున్న కొందరు నేపాలీలు రాజకీయానికి వ్యతిరేకంగా సాగిస్తున్న ప్రచారం గురించి తాను దాపరికం లేకుండా శ్రీ నెహ్రూతో చెప్పానని, ఆయనకు ఒప్పించానని అనుకొంటున్నానని తెలియజేశారు

"భారత్ నేపాల్ సంబంధాల వృద్ధికి మీ సూచనలు ఏమిటి?" అని ఒక విలేఖరి ప్రశ్నించారు

"దాపరికం లేకుండా వ్యవహరించడమూ, ఒకరినొకరు అర్థంచేసుకొని ముందుకు పోవడమూ" నని మహేంద్ర బదులు పలికారు

"భారత్ నేపాల్ సంబంధాలపై అమెరికా ప్రభుత్వంనుంచి ఎట్టి సందేశం రాలేదన్నారు. భారతప్రభుత్వానికి అమెరికా అధ్యక్షుడు ఏదో సందేశం పంపినట్లు నేపాలీ పత్రికలు ప్రకటించిన వార్తలను చూచామన్నారు అయితే ఇటువంటి విషయాలలో అమెరికా జోక్యం కలుగ చేసుకొంటుందని తానను కోవడం లేదన్నారు.

శ్రీ నెహ్రూను నేపాల్‌కు ఆహ్వానించారా? అని అడుగగా ఎప్పుడో ఆ ఆహ్వానం వుండనే వున్నది అని మహేంద్ర మహీపతి తూరుపలికారు.

ఉత్పన్నం కాబోదన్నారు.

రహదారి నిర్మాణంవల్ల నేపాల్-భారత్ వాణిజ్యం టిబెట్‌కు మళ్ళగల దనే సందేహాలు గురించి విలేఖరులు అడుగగా అటిది సంధివించకుండా చెయ్యవలసిన బాధ్యత తమ ప్రభుత్వంపై వున్నదన్నారు

భారత్ పై చైనా దురాక్రమణ గురించి ప్రస్తావన రాకపోలేదని ఒక ప్రశ్నకు జవాబిచ్చారు

రాజరికానికి వ్యతిరేకంగా నేపాల్ అవలసించి వచ్చినవారు ప్రచారం జాగిస్తున్నారే కాని ప్రజల మద్దతు దానికి లేదని మరొకప్రశ్నకు సమాధానమిచ్చారు. మాజీ ప్రధాని, కొయిరాలా నిర్బంధం అంతరంగిక వ్యవహారమన్నారు

మరికొన్ని ప్రశ్నలకు బదులు పలుకుతూ భారత పరిపాలనలో ప్రేరేపణవల్లనే నేపాల్‌లో కొన్ని దుష్పంథుటనలు జరుగుతున్నవని, అట్టి ప్రేరేపణలు భారతప్రభుత్వ విధానానికి వ్యతిరేకం కాబట్టి ఇక అట్టి జోక్యానికి తావులేకుండా చెయ్యగలమని శ్రీ నెహ్రూతో హామీ యిచ్చివున్నారని నేపాల్ రాజు తెలియజేశారు

"భారత్ నేపాల్ సంబంధాల వృద్ధికి మీ సూచనలు ఏమిటి?" అని ఒక విలేఖరి ప్రశ్నించారు

"దాపరికం లేకుండా వ్యవహరించడమూ, ఒకరినొకరు అర్థంచేసుకొని ముందుకు పోవడమూ" నని మహేంద్ర బదులు పలికారు

"భారత్ నేపాల్ సంబంధాలపై అమెరికా ప్రభుత్వంనుంచి ఎట్టి సందేశం రాలేదన్నారు. భారతప్రభుత్వానికి అమెరికా అధ్యక్షుడు ఏదో సందేశం పంపినట్లు నేపాలీ పత్రికలు ప్రకటించిన వార్తలను చూచామన్నారు అయితే ఇటువంటి విషయాలలో అమెరికా జోక్యం కలుగ చేసుకొంటుందని తానను కోవడం లేదన్నారు.

శ్రీ నెహ్రూను నేపాల్‌కు ఆహ్వానించారా? అని అడుగగా ఎప్పుడో ఆ ఆహ్వానం వుండనే వున్నది అని మహేంద్ర మహీపతి తూరుపలికారు.

చెనాతో ఒప్పందం

ఖట్మండూ లాసాలను కలిపే రహదారి నిర్మాణానికి చైనా-నేపాల్ ఒప్పందం గురించి అడుగగా రహదారి నిర్మాణం నేపాల్ ఆంతరంగిక విషయమన్నారు. ఆర్థిక ప్రయోజనాలాభాధవదాని ప్రధాన లక్ష్యమన్నారు. దేశరక్షణకు దానికి ఎట్టి సంబంధం లేదు కాబట్టి భారత్‌తో సంప్రతింపుల సమస్యే

భద్రాచలంవద్ద గోదావరి వంతెన నిర్మాణంలో జాప్యం

1963 జూన్‌నాటికి పూర్తిగాకపోవచ్చునని మంత్రి అహమ్మదాలీఖాన్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 21:

"ఇటీవలనే భద్రాచలంవద్ద గోదావరి వంతెనపై నిర్మాణమును తనిఖీచేసి ఎచ్చాను పని చాలా మందముగా సాగుతోంది అనుకున్న ప్రకారం 1963 లో పని పూర్తిఅవుతుందని తోచదు. కంట్రాక్టర్లు కూడా అదే అభిప్రాయంతో వున్నారు. సకాలంలో సామగ్రి దొరకకపోవడము ఈ ఆలస్యానికి కారణముగా చెప్పుతున్నారు. 1964 అక్టోబరు వంతెన పూర్తికాగలదని ఆశిస్తున్నాను "అని కట్టడాలు, రహదార్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ పత్రికాప్రతినిధులతో చెప్పారు.

భద్రాచలంవద్ద వంతెన నిర్మాణమునకు రు 66 లక్షలు ఖర్చు అంచనా చేశారు.

"రంగాపూర్ దగ్గర వంతెన నిర్మాణము కార్యక్రమానుగుణముగా 1963 జూన్ నాటికి పూర్తి అవుతుంది" అని మంత్రి చెప్పారు.

మంత్రి ఇటీవల భద్రాచలమును సందర్శించి యాత్రీకులకు సరియైన స్థలంలేని విషయం గమనించి రు 3 లక్షల ఖర్చుతో ఇప్పుడు వున్న భవనాల మరమ్మతుకు కొత్త భవనాల నిర్మాణమునకు వు త్తర్వు చేశారు. భద్రాచలం ఆస్పత్రి కూడా అభివృద్ధి చేయబడుతుందని అన్నారు

కాకినాడ, మచిలీపట్నంతో పాటు రాష్ట్రంలోని చిన్న రేవులను అభివృద్ధి చేసే పథకము ఒకటి ప్రభుత్వమువారి పరిశీలనలో వున్నట్టు మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ చెప్పడంచాడు పూర్వపు ప్రభుత్వమే ఒక పథకమును తయారుచేసిందనీ అయితే ఇంకా విశాలం ఖరారు కాలేదని అన్నారు

చిన్న రేవుల అభివృద్ధి సంఘం మే నెలలో విశాఖపట్నంలో సమావేశమై పథకమును ఖరారుచేసే పని ప్రారంభిస్తారని మంత్రి చెప్పారు

'నదీజలాల వివాదం త్వరలో తేలుతుంది'

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం: 2 నెలల్లో శ్రీశైలంప్రాజెక్టుపని ప్రారంభం

కర్నూలు, ఏప్రిల్ 23:

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదము త్వరలో సామరస్యపూర్వకంగా పరిష్కారమవుతుందని విశ్వసిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి గత సాయంత్రం ఇక్కడ బహిరంగసభలో చెప్పారు.

పట్టణకాంగ్రెసు సంఘాధ్వర్యమున ఏర్పాటు చేయబడిన ఈ సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యింకా యిలా అన్నారు.

"కృష్ణా-గోదావరి నదీజలాల పంపిణీకి సంబంధించిన రాష్ట్రాల శ్రేయస్సు దృష్ట్యా నదీజలాల వివాదాన్ని పరిష్కరించుకోకుండా చాలా కాలము కొనసాగించడము మంచిదికాదు ఈ వివాదానికి సంబంధించిన రాష్ట్రాలు భారతి భాగాలేకాని, పరస్పరవిరోధములైన దేశాలుకావు పత్రికలలోనూ, కాసవసభల్లోనూ, తటిరవీలైనమార్గాలన్నిటిలోనూ సవాళ్లు, ప్రతిసవాళ్లుచేయడం వల్లనూ, నిందాపూర్వకంగా పుపన్యసించడంవల్లను ఈ వివాదము తీవ్రస్థాయి నందుకున్నది. భారత పుత్రులుమైన మనము ఈ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనుటకు కృషి చేయాలి ఈ సమస్యను న్యాయపాన పరిష్కారానికి, అవసరమైతే సుప్రీంకోర్టు జడ్జి పరిశీలనకు వదిలివేయవచ్చునని నేనిదివరలో సూచించివుంటిని కాని ఈ సూచనను ఆంధ్రలోని కొందరు పరిగా అర్థముచేసుకోలేకపోవడమే కాకుండా, ఆంధ్రశ్రేయస్సుకు వ్యతిరేకంగా వాయి సూచనను విమర్శించారు కనీసము ఇప్పుడైనా తమసమస్యయిందుకు సంబంధించిన రాష్ట్రాలకు న్యాయము చేకూర్చబడేట్లు పరిష్కరించబడుతుందని ఆశిస్తున్నాను కృష్ణా-గోదావరి జలాల వివాదము వల్ల శ్రీశైలము ప్రాజక్టు అమలుజరగడము ఆలస్యమై ఆంధ్ర శ్రేయస్సు దెబ్బతిన్నది వాస్తవమే. శ్రీశైలము ప్రాజక్టు పని రెండు నెలల్లో ప్రారంభించబడుతుందని, యింకేమాత్రము ఆలస్యము జరుగదని హామీయిస్తున్నాను

పంపుచిత దృష్టితోగాని, పలమత సంబంధమైన అవరోధాలతోగాని దేశంలో చోటులేదు"

శ్రీమతి పి. యశోదారెడ్డి (ఎం.పి.), జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్ వెంకటసుబ్బయ్య, శ్రీ కె. విజయభాస్కరరెడ్డిగార్లుకూడా వుపన్యసించారు

ముఖ్యమంత్రికి ఘనస్వాగతము

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హైదరాబాదునుండి కర్నూలు, పట్టణానికి రాగానే శ్రీయుతులు కె. విజయభాస్కరరెడ్డి, మద్దూరు సుబ్బారెడ్డి, ఇ అయ్యపురెడ్డి, కె. వెంకటశెట్టి, యస్. రఘురామిరెడ్డి, కె. సి తిమ్మారెడ్డి, యం.లక్ష్మీకాంతరెడ్డి, కె. వి నరసప్ప, జిల్లాకలెక్టరు శ్రీ సుబ్బయ్య, అధికారులు, అనధికారులు అఖండమైన స్వాగతము ఇచ్చారు. ముఖ్యమంత్రి వెంట శ్రీమతి యశోదారెడ్డి (ఎం. పి.) వున్నారు.

పర్యటన వివరాలు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈరోజు ఉదయం బేతంచెర్లకు వెళ్లారు. వారివెంట సభాపతి శ్రీ వి. వి సుబ్బారెడ్డి, మాజీమంత్రి శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి, శ్రీమతి యశోదా రెడ్డి వున్నారు.

తర్వాత సాయంత్రము శ్రీశైలం వెళ్లారు దారిపొడుగునా గార్లదిన్నె, బ్రాహ్మణకొట్కూరు, సంజీకొట్కూరు, మండ్లెం, ఆత్మకూరు, దోర్నాల గ్రామాలలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం తెల్పారు

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ బ్రాంచ్

హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, ఏప్రిల్ 22 ముషీరాబాద్, చిక్కడపల్లి, లింగంపల్లి, నల్లకుంట, అడిక్‌మెట్, బర్కత్‌పుర్ ప్రాంతవాసులకు అందుబాటులో వుండేటందుకు ప్రాంతీయ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీకి ఒక బ్రాంచ్-ఆఫీసును, 1-5-62 నుంచి ప్రారంభిస్తున్నారు.

ఇది ముషీరాబాద్‌లోని కార్మిక సంక్షేమ కేంద్రంవద్ద ఏర్పాటుచేస్తారు. ఈ ప్రాంతవాసులు ఇక పని కార్డులు హైదరాబాద్ వరకూ పోకుండా రజిస్ట్రేషను, రిన్యూయలు చేసుకోవచ్చును.

చెట్టుతో బస్సు ఢీ

30 మందికి గాయాలు

ధనబాద్, ఏప్రిల్ 22: నేటి ఉదయము పురులియా-చారాడ్డుపై రోడ్డు ప్

తనిఖీ అధికారులమూలంగా వర్తకులు పడుతున్న బాధలు

విజయనగరం వాణిజ్యమండలిచే ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22: రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పారిశ్రామిక పత్రాల నుంచి తగినంత సహకారాన్ని పొందుతున్నప్పటికీ, వారి పరిస్థితి అవగాహన చేసుకుని తగిన చర్యలు తీసుకోవానికి ప్రభుత్వం జాగు చేస్తోందని విజయనగరం వాణిజ్య మండలికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి సమర్పించిన మెమొరాండంలో నేడు తెలియజేశారు.

కలప, టాయిలెట్ సామానులు, విలాస పరికరాలవంటి వాటిపై ఒకే శాట (సింగిల్ పాయింట్) అమ్మకం పన్ను విధించడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. దీనివల్ల పన్నులు ఎగవేయడానికి అవకాశ మండదని సూచించారు.

ఆహారధాన్యాలు, అత్యవసర వస్తువులపై పన్నులు రద్దు చేయాలనిసూచిస్తూ తనిఖీ కేంద్రాలవద్ద తనిఖీ అధికారులు పెట్టే బాధలను వివరించారు.

కొనుగ పన్నులవల్ల కలుగుతున్న ఈ బాధలను నివారించాలంటే రైల్వే సులహా సంఘాల మాదిరిగా జిల్లా స్థాయిలో, వాణిజ్య పన్నుల అధికారులతోను, వాణిజ్య మండలి ప్రతినిధులతోను, ప్రాంతీయ సలహా సంఘాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి సూచించారు.

హోటళ్లు, రెస్టారెంట్లపై 8 శాతం అమ్మకం పన్ను విధించడాన్ని ప్రవేశపెట్టారు. ఇది చాలా అన్యాయమని చెప్పారు. ఆ పన్నును నిషేధించాలని కోరారు.

రెంటేళ్ళ క్రిందటే ఆమోదించబడిన పారిశ్రామిక వాడను త్వరలో విజయనగరంలో ఇలకొల్పాలని మెమొరాండములో ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

కాసేపట్లో వాణిజ్య ప్రతినిధులకు కూడా ప్రాతినిధ్య మివ్వాలని కోరారు.

ఉద్యోగాలు కోరే వారి పూర్వాపరాల దర్యాప్తు

రద్దుచేయాలని నెహ్రూకు నంబూద్రిపాద్ విజ్ఞప్తి

త్రివేండ్రం, ఏప్రిల్ 16 పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్ణయించిన అభ్యర్థులను ఉద్యోగాలకు నియమించేముందు వారి పుట్టు పూర్వోత్తరాలు, స్వభావం, నడవడి గురించి దర్యాప్తు చేయడం రాజకీయ పక్షపాతం కొరకేనని కాపనపథిలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ నేడొక ప్రకటనలో పేర్కొనగా ఈ పద్ధతి రద్దుకు ప్రయత్నించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ నెహ్రూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, సుక్లా పంచి చేసిన ఈ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు

"పోలీసు దర్యాప్తు గురించి మంత్రి శ్రీ చాగ్లా చేసిన ప్రకటనను నేను పనాలు చేశాను పోలీసుల నివేదికలు ఆధారంగా కొందరికి ఉద్యోగాలు ఎలా ఇవ్వని దీ నిరూపించాను ఈ విషయంలో పెళ్లితో బాకు వుండిన సంబంధంబట్టి కేంద్ర డేటాయంకశాఖ లిఖితఆజ్ఞలిచ్చి జారీచేసివున్నదని గుర్తు. కమ్యూనిస్టు పార్టీతో సంబంధం కలిగివుండినవారికి ఉద్యోగాలివ్వరాదని ఆ ఆదేశం 1957 లో మేము అధికారంలో కొచ్చినపుడు దాన్ని రద్దు చేశాం కాని దాన్ని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరించింది ఇలా ఈ కారణంగా ఉద్యోగాలు నిరాకరించడం మెకార్థిజం అంటాను దీనివల్ల కమ్యూనిస్టులేకాదు, వారితో ఏ మాత్రం సంబంధంలేనివారు కూడా కొన్ని సందర్భాలలో నష్టపడుతున్నారు పైగా పోలీసులకు ఈ పని అప్పగించడం ముఖ్యమంత్రి, పోలీసు శాఖామంత్రి పక్షపాతి నిర్ణయాలు చేసే అవకాశమున్నది అధికారులఇష్టాయిష్టాలపై ఈ మంత్రుల నిర్ణయాలు ఆధారపడే ప్రమాదమున్నది కనుక విధ్వంసక చర్యలు జరిపివున్నారో లేదో విచారించడానికి సర్వీసు కమీషన్కే ఈ బాధ్యత అప్పగించవచ్చు. కేటాయింపు శాఖ ఆదేశాన్ని కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం పూర్తిగా రద్దుపరచకపోయినా, దర్యాప్తు పద్ధతిని, ఆ దర్యాప్తు చేసే అధికారవర్గాన్ని మాత్రం మార్పుచేసింది"

దొంగ ఫిర్యాదీ

బ్యాంక్ అకౌండను సాహసం

మద్రాసు, ఏప్రిల్ 19 వెంకోబరావు అనే స్థానిక బ్యాంకు అకౌండరు రిజర్వ్ బ్యాంకునుంచి 1000 రూ॥ లు విలువైన కరెన్సీనోట్లను పాతవాటి స్థానే తెస్తూ అంగులో 600 లు దోచుకున్నట్లు క్యాషియర్ కు చెప్పగా, ఆ క్యాషియరీ లాకాలేజ పోలీసు స్టేషనుకు ఫిర్యాదు చేశాడు. కాని దర్యాప్తు చేసినమీదట యీరిపోర్టు అసత్యమని, అకౌండరే 400 రూ॥ లను అపహరించి, తన అత్త (త్యాగరాయనగర్) గారింటిలో దాచాడని తెలిసింది. పోలీసులు కేసు పెట్టారు. విచారణ 28 వ తేదీకి వాయిదాపడ్డది.

పోర్చుగల్ ఖైదీల అప్పగింత

భారత్ సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిలు 17 పోర్చుగల్ కోరికను సమ్మతించి గోవాలోని వారి సైనికులను బొంబాయికి తీసుకునివచ్చి అక్కడకు రానున్న పోర్చుగీసు విమానాలకు అప్పగించడానికి భారతదేశం అంగీకరించింది

మే 2 వ తేదీవాటికి పిరంధర్నీ అవసరమైతే వారి భార్యాబంధువులను కూడా నౌకలో బొంబాయికి భారత ప్రభుత్వం చేరవేస్తుంది అక్కణ్ణుంచి వారిని పోర్చుగీసులు కరాచీకి విమానాల్లో దీసుకుపోయి చేరంగా సముద్ర మార్గాన నౌకలమీద పోర్చుగల్ తీసుకుపోతారని తెలుస్తోంది

ఈ ఏర్పాట్లు విషయమై పోర్చుగల్ ఏప్రిలు 14 వ తేదీన రాయబార కార్యాలయం ద్వారా భారత్ ను కోరింది భారత్, గోవాలో డామన్ డయ్యూలలోగల 4838 మంది పోర్చుగీసు నిర్బంధితులను మార్మగోవాకుంచే పోర్చుగల్ నౌకలలో తీసుకుపోతే మంచిది అప్పుడైతే వారి సామాను కూడా తీసుకుపోవచ్చునని సలహా యిచ్చింది గాని పోర్చుగల్ వారు తమ కది ప్రతిష్ఠా భంగకరమని భావించారని తెలుస్తోంది "ఇష్టమైతే 70 మందదాకావున్న సైనికుల భార్యా పిల్లలనుకూడా భారత్ వారితోపంపేస్తామన్నది

పోర్చుగల్‌లో భారతీయులు

పోర్చుగల్ లోని భారతీయులు గాని లేదా గోవాలోని పోర్చుగల్ వారు గాని తమతో తమ వగలు, వగదూ (200 పౌండ్లు) తీసుకుపోవచ్చును మాత్రప్రాయంగా జరిగిన అంగీకారంలో స్థితి చరాస్థులనుకూడా పోర్చుగీసుమంచి భారతీయులు మార్చిడి చేసుకోవచ్చు నని పోర్చుగల్ అంగీకరించినట్లు తెలుస్తోంది

పోర్చుగల్ లో ప్రస్తుతంపాస్ పోర్టులు గల భారతీయులు 2239 మంది వున్నారు అని తెలుస్తోంది

రాజభవనం వార్తలు

హైదరాబాద్, ఏప్రిల్ 22 జాతీయ పుష్పదినమందలి ఎగ్జిబిషనుకు డైరెక్టరు శ్రీ హెచ్ డి శౌరి ఇవాళ ఉదయం రాజభవనంలో గవర్నరుతో కలుసుకున్నారు

పాయింత్రము గవర్నరు శ్రీ కరాబుద్దీన్ కమారుని వివాహానికి హాజరయ్యారు

ఉడ్ లాండ్స్ హోటల్ (మద్రాసు)లో తమ గౌరవార్థమై జరిగిన సత్కారసభలో రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌తో కరచాలనం చేస్తున్నప్పటి చిత్రం

ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ ప్రాధాన్యం

ఆంధ్రాబ్యాంకు డైరెక్టర్ల సన్మానంలో ఆరోగ్యశాఖమంత్రి అభిభాషణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 20: దినదినాభివృద్ధి చెందుతున్న దేశంయొక్క ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగుకు గల స్థానం ప్రముఖమైనదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్ ఆర్ శ్రీ శివరామప్రసాద్ తెలియజేశారు

శ్రీ ప్రసాద్ మంత్రిగా నియమితులైన సందర్భంలో ఆంధ్ర బ్యాంకు డైరెక్టర్లు ఏర్పాటుచేసిన సన్మానానికి సమాధానం చెబుతూ మంత్రి పైవిధంగా తెలియజేశారు

ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డా బూర్గుల రామకృష్ణరావు, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, లఘు పరిశ్రమల మంత్రి డా ఎం ఎస్ లక్ష్మీనరసయ్య, దేవాదాయాల శాఖ మంత్రి శ్రీమతి టి ఎస్ సదాలక్ష్మి, రవాణాశాఖ మంత్రి శ్రీ వి వి గురుమూర్తి ఇంకా పలువురు పురప్రముఖులు యీ సన్మానసభకు హాజరైనారు

'శ్రీ శివరామప్రసాద్ ఆంధ్రబ్యాంకుకు పది సంవత్సరాల పైగా అధ్యక్షుడుగా పని చేశారు

ఆంధ్రప్రదేశ్‌లో యీ బ్యాంకు దిన దినాభివృద్ధి చెందుతున్నదంటూ ముందు ముందు మరింత అభ్యున్నతి సాధించగలదన్న ఆశాభావాన్ని శ్రీ శివరామప్రసాద్ వ్యక్తం చేశారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కె. ఎస్. దత్తు ఆంధ్రబ్యాంకు కార్యకలాపాలను వివరిస్తూ యింతకుముందు ప్రసంగించారు. ఆంధ్ర బ్యాంకు అనేక యిక్కట్లను అధిగమించి, రాష్ట్రంలోను మద్రాసు, మైసూరు మహారాష్ట్ర లాంటి చుట్టుపట్ల రాష్ట్రాల్లోను 75 శాఖలుకాలతో ప్రముఖ బ్యాంకింగ్ సంస్థగా రూపొందిందని ఆయన చెప్పారు.

కాసేపట్లో సభ్యులు శ్రీ వీరభద్రరావు మాట్లాడుతూ అనేక ప్రజోపయోగకర సంస్థలకు జన్మస్థానమైన మచిలీపట్నం, సముద్రపు రేవు గ్రామం సమీపంలో ఉన్నందువల్ల దానిని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధిపరచాలని సూచించారు

మాల్టా మత ఉద్రిక్త స్థితి

ఆశ్రమ్‌పూర్‌లో ఇద్దరి మృతి. ఇళ్లు దగ్ధం

మాల్టా, ఏప్రిలు 22 ఇటీవల మతపరమైన సమస్యలకు గురియైన మాల్టాలో పరిస్థితి ప్రశాంతంగానే వుంది గాని బుధవారాలు శాసనాజ్ఞాయిషీలోగల ఆశ్రమపురం అనే గ్రామంలో కలహాలు చెలరేగి చాలా ఇళ్లు తగలబెట్టారని, ఇద్దర్ని చంపేశారనీ తెలుస్తోంది వార్తలు తెలియగా పోలీసు లక్కడ హుటాహుటి బయల్దేరారు.

నిన్న రాష్ట్ర హోంశాఖ మంత్రి యీ కల్లోలిత ప్రాంతాలను పర్యటించారు. అనుమతి లేనిదే ప్రవేశించారనే ఆరోపణపై యీ జిల్లాలో ముగ్గురు పాకిస్థానీ పౌరులను అరెస్టుచేశారు మాల్టాలోని కర్ప్యూ నేడు కొంత సింగ్ వర్మ బి. పోమయాజులు, టి. వి రాజేశ్వరావులు ఎన్నికయ్యారు.

ఫ్రెంచి రహస్య సైనిక వ్యవస్థ ఆధిపత్యం

మాజీసేనాని పాల్‌గార్డి ప్రకటన

పారిస్, ఏప్రిల్ 21. మాజీ జనరల్ రావుల్ సలాన్ స్థానే రహస్య సైనిక వ్యవస్థ ఆధిపత్యాన్ని తాను వహించానని మాజీ జనరల్ పాల్ గార్డీ నేడు ప్రకటించారు పోరాటాన్ని కొనసాగించబలసినదిగా ఆల్జీరియాలోని ఫ్రెంచి వాసులకు విజ్ఞప్తి చేశారు.

పట్టిన ఆల్జీరియాలో రహస్య సైన్యానికి కమాండర్ ఈ మాజీ జనరల్ గార్డీ రహస్య సైనిక వ్యవస్థకు చెందిన రేడియో కేంద్రమునుండి జనరల్ గార్డీ అవేశపూరితంగా పైప్రకటన చేశారు.

గత శుక్రవారం పట్టుబడి పోయిన శ్రీ రావుల్ సలాన్ పదవిని శ్రీ గార్డీ వహించడం చాలామంది పరిశీలకులకు ఆశ్చర్యాన్ని కల్గించింది రహస్య సైన్యములో మిగిలివున్న మాజీ జనరల్ ఈయన ఒక్కడే అయినప్పటికీ రహస్యసైనిక వ్యవస్థ ఆధిపత్యము మాజీ కర్నల్ అంటోయినీ ఆర్ గాడ్‌కు దక్కుతుందని పరిశీలకులు భావించి వుండినారు.

గార్డీ ప్రకటన చేసిన కొద్ది నిముషాల్లోనే చాలా వరకు ఓరాన్ పట్టణములో విద్యుత్ ప్రసారము ఆగిపోయింది. ఫ్రెంచి సైనిక పోలీసులకు కాంపై కాంబురతోను, మరణపాకులలోను దాడి జరిగింది. ఒక గంటకు పైగా ఫ్రెంచి సైనిక పోలీసులకు రహస్యసైనికులకు పోరు జరిగింది.

దేశంనుండి వెళ్లిపోయేందుకై ఆల్జీరియ విమానాశ్రయం వద్ద పలు కొన్ని వందల మంది పౌరులు వర్షంలోనే వేచివున్నారు.

"సలాన్ అరెస్టవడంతో, ఆల్జీరియాలో తిరుగుబాటుకు నేను బాధ్యత వహిస్తాను" అని మాజీ జనరల్ పాల్ గార్డీ ప్రకటించారు

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షునికి మంత్రి హోదా

శ్రీ తెన్నేటి విమర్శ

మాడుగుల, ఏప్రిల్ 21: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాబినెట్ హోదా మంత్రులతో సమానంగా పరిగణించబడుతారనటంతోటి ముఖ్యమంత్రి ఆగలేదు. ఏకాండపు కాంగ్రెస్ వ్యవస్థ అన్న ప్రజాస్వామ్యులక్ష్యాన్నే నీలుగు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులహోదా పెంచుతేట్లు గానే మండల, జిల్లాకాంగ్రెస్ సంఘాల అధ్యక్షుల హోదాకూడా పెంచుతానేంతివరకు పోయారు రాష్ట్రానికి మంచి పరిపాలనను పనుకూలపరచాలని తానుయిచ్చిన హామీకి ఇది పూర్తిగా విరుద్ధమని ఆయన మరచారు పార్టీ అధ్యక్షులు పరిపాలనలో జోక్యం పెట్టుకోరని ముఖ్యమంత్రి అన్నమాటకండ్లనీళ్ళు తుడిచేసుకుంటే, ఆచరణలోకి వచ్చేటప్పటికి ఈ మాట కన్నీందుగ. ఇది ఉన్నతస్థాయిలో పెద్ద అవినీతికి దారితీస్తుందికూడా ఈ ప్రకటనతోపాటు, అందులో మాదాకాంశాలను ముఖ్యమంత్రి బహిరంగముగా ఉపసంహరించుకోవలసిన కాలము, జనరల్ ఎన్నికలలో 70-80 శాతము కంటె ఎక్కువవోట్లు కాంగ్రెసుపొందగల్గి నప్పటికీ పరిపాలనలో ఎలాంటి న్యాయమైనభావుంటుందో చేసివుండదు; ముఖ్యమంత్రి కల్లడించినవన్నీ ఖరీ తిప్పగా వుంటుంది. పరిపాలనాసౌధజ్ఞులైన ముఖ్యమంత్రి త్వరలో తమ ప్రకటనను ఉపసంహరించుకొని ప్రజాపరిపాలనలో న్యాయ శాస్త్రవరణాన్ని న్యాయింపజేస్తారని గట్టిగా విశ్వసిస్తున్నాను."

హిందీ ప్రచారానికి ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య కృషి

ప్రచారకులకు కామాక్షీరావు విజ్ఞప్తి

నుద్రాస్, ఏప్రిల్ 22. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు గత 40 సంవత్సరాలుగా హిందీప్రచారానికై కృషిచేసి, ఈ జూన్ నెలలో తమ పదవి నుండి విరమించుకొనుచున్నారు. రాజగోపాలకృష్ణయ్యగారు ఆంధ్రులకు చిరపరిచితులే. వారు మహోత్సుని ఆదర్శాన్ని అనుసరించి హిందీప్రచారానికి పడుముకట్టారు. 1922 నుండి 1927 వరకు ఆంధ్రదేశంలో వారు చాలా చోట్ల హిందీప్రచారంచేశారు. 1927 నుండి 1939 వరకు బందరు జాతీయ కళాశాలలో పనిచేసి 1939 నుండి నేటి వరకు ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘ కార్యదర్శిగాను, దక్షిణభారత హిందీప్రచారసభ జాయింటు కార్యదర్శిగాను హిందీప్రచారానికై వారు చేసినకృషి ప్రశంసనీయము

నేడు వారు పదవి నుండి విరమించుకునే సందర్భంలో పెద్ద ఎత్తున సభ జరిపి, వారికి ఒక అభినందనగ్రంథమును సమర్పించవలయునని మా సంకల్పము. ఈ సంకల్పమును పెరవేర్చుటకు ప్రచారకులు, హిందీ భాషాభిమానులందరు మాకు యథాశక్తి ఆర్థికంగా తోడ్పడుచూ, అభినందన గ్రంథానికి తమ వ్యాసములనొసగి, కుభా కాంక్షలు గాని పంపవలెనని ప్రార్థిస్తున్నాము.

విరాళాలు, వ్యాసములు "ఎ. కామాక్షీరావు, ఎం. ఏ, హిందీ విభాగాధ్యక్షులు, మదరాసు క్రిస్టియన్ కాలేజ, కాంబరం (మద్రాసు)కు చేరునాన పంపగోరుచున్నాము.

ఆరబ్ రాజ్యాలతో ఐక్యతపై సిరియాలో జనవాక్య సేకరణ

ఓటు చేసే తీరుపై ప్రధాని వివరణ

డెమాస్కస్, ఏప్రిల్ 28. నుండు ఈజిప్టుతోనూ, ఆ తరువాత విముక్త అరబ్ రాజ్యాలతోనూ ఐక్యతను సాధించటానికి తియారు చేయనున్న పథకంపై సిరియనులు ఓటు చేయవలసి ఉంటుందని సిరియా ప్రధాని బెఖీర్ ఎల్ అడమ్ గత రాత్రి ఒక రేడియో ప్రసంగంలో చెప్పుకొచ్చారు.

సిరియా ఈజిప్టుల మధ్యగల సంబంధాలు గతంలో విఫలమైపోయిన విషయాన్ని కూడ ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు.

ఒక మహాయిదా రాజ్యాంగాన్ని సిద్ధపరచి ప్రజాభిప్రాయ సేకరణకు సమర్పించగలమని కూడ ఆయనన్నారు పత్రికా స్వాతంత్ర్యం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలను పునరుద్ధరించటం జరుగుతుందనీ, అంతర్జాతీయ రంగంలో ఏ కూటమిలోనూచేరేదీ తటస్థ విధానాన్ని అవలంబిస్తానీ ఆయనన్నారు

ప్రణాళికా ప్రచార ప్రదర్శనము

రాజమండ్రి, ఏప్రిల్ 20 ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీ పొతుల వీరభద్రరావు, యిటీవల శ్రీ విక్రమహాలులో, ప్రణాళికా ప్రచారప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ, ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల ద్వారా మనప్రభుత్వము ఎంత అభివృద్ధి సాధించిందో, దేశమెంత పురోగమించిందో, ఇప్పుడుముందు జరుగనున్న అయిదేళ్లలో విద్య, వ్యవసాయ, నీటిపారుదల పారిశ్రామికరంగాలలో ఎటి అభివృద్ధి జరిగింద ఏర్పాటు చేయబడినవో, సామాన్యునికికూడా తెలియజెప్పటమే యీ ప్రదర్శన ఏర్పాటుచేసిన భారతప్రభుత్వ సమాచారశాఖవారినీ, అధికారులనూ ప్రస్తుతించారు ప్రణాళికలనురించిన విజ్ఞానం యీ ప్రదర్శన దర్శించుటద్వారా పొందవలసి ప్రజలను హెచ్చరించారు

సభకు డాక్టర్ తోలేటి కనకరాజు అధ్యక్షతవహించారు పండితి పురాణపండి రామమూర్తిశాస్త్రి ప్రదర్శన జయప్రదంగా జరగాలని ఆశీర్వదిస్తూ మహోత్సుడు కలలుకన్న రామరాజ్య సాధనకు యీ ప్రణాళికలు తోడ్పడాలనీ, శ్రీరామనవమి సందర్భంలో యీ ప్రదర్శన ఏర్పాటుచేయబడటం ముదావహమన్నారు

తొలుత శ్రీ ఎం శ్యామలరావు (ప్రచారశాఖ ఉద్యోగి) స్వాగతం చెప్పారు. శ్రీ టి. యస్ యస్ గుప్త (ప్రదర్శనాశాఖ ఉద్యోగి) వందన సమర్పణచేశారు. (స్వ. వి.)

పత్రికా రచయితలకు వేతన సంఘం

రాష్ట్ర సమాఖ్య తీర్మానం: నూతనకార్యవర్గ ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 22 పత్రికా రచయితలకు ఇక ఏ మాత్రం జాగు లేకుండా రెండవ వేతనసంఘాన్ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సమాఖ్య నేడిక్కడ అభ్యర్థించింది.

సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశంలో ఒక తీర్మానం చేస్తూ, 1959లో నిర్ణయించిన వేతనాలు ఆనాటికి అతి తృప్తికరంగా వున్నాయని, ఈనాడు పత్రికా వ్యవస్థలలో ఎన్నో మార్పులు వచ్చాయని, పరిస్థితులు మారిపోయాయని పేర్కొన్నారు

రాజీనామా చేసిన పత్రికా రచయితలకు గ్యాట్యుయిటీ చెల్లించేందుకు ఒక శాసనాన్ని పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా ప్రాంతాలలోని పత్రికా విలేఖరులకు ఎక్రిడిటేషన్ సౌకర్యాలు కల్పించడానికి నిష్పాయితీ మండలి ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ విషయంలో సమాఖ్యను సంప్రదించనందుకు విచారాన్ని వెలిబుచ్చారు

జిల్లా ఎక్రిడిటేషన్ సంఘాలలో నియమింపబడే విలేఖరులు పత్రికా రచయితల సమాఖ్యద్వారా నే నియమింపబడాలని సూచించారు.

రాష్ట్రపతి కారచయితల సమాఖ్య నూతన అధ్యక్షులుగా శ్రీ ఎమ్ ఇంద్రశేఖర్ (ఆంధ్రపత్రిక' ఏలూరు) ఎన్నికయ్యారు. వచ్చే సంవత్సరానికి తక్కిందివారిలో కార్యవర్గం ఏర్పాటయింది -

ఉపాధ్యక్షులు శ్రీ వి నాగేశ్వరరావు (డక్కన్, క్రానికల్') ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ సి వి. రాజగోపాలరావు ('ఆంధ్రపత్రిక'- విజయవాడ), శ్రీ టి ఎస్. ధర్ ('సియాసత్'), కోశాధికారి. శ్రీ జి రామారావు

కార్యవర్గ సభ్యులు:- శ్రీయుతులు కె గోపాలకృష్ణ (గుంటూరు), ఎమ్ ఎస్ ఆచార్య (వరంగల్), వి. వెంకటేశ్వరావు (హైదరాబాదు), పామారావు కామ్మూరు (హైదరాబాదు), ఎమ్. ఎస్ పాలంగపాణి సి హెచ్ ఆచార్య (హైదరాబాదు), వి వి ఆర్ శర్మ (హైదరాబాదు) జిల్లా ప్రాంతాలనుంచి మరి ఇద్దరు సభ్యులను ఆతరువాతి ఎన్నుకుంటారు.

భారత పత్రికా రచయితల సమాఖ్య కార్యవర్గ సభ్యుడుగా, శ్రీ టి. ఎ. కృష్ణ ఎన్నికయ్యారు.

కలకత్తా మహాసభకు రాష్ట్ర, ప్రతినిధులుగా శ్రీయుతులు ఆర్ శ్రీనివాస్, టి ఎస్. ధర్, నాగేశ్వర్, మానిక్ సింగ్ వర్మ బి. పోమయాజులు, టి. వి రాజేశ్వరావులు ఎన్నికయ్యారు.

రాష్ట్రపతి మంత్రి హోదా

శ్రీ తెన్నేటి విమర్శ

మాడుగుల, ఏప్రిల్ 21: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యాబినెట్ హోదా మంత్రులతో సమానంగా పరిగణించబడుతారనటంతోటి ముఖ్యమంత్రి ఆగలేదు. ఏకాండపు కాంగ్రెస్ వ్యవస్థ అన్న ప్రజాస్వామ్యలక్ష్యాన్నే నీలుగు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులహోదా పెంచుతేట్లు గానే మండల, జిల్లాకాంగ్రెస్ సంఘాల అధ్యక్షుల హోదాకూడా పెంచుతానేంతివరకు పోయారు రాష్ట్రానికి మంచి పరిపాలనను పనుకూలపరచాలని తానుయిచ్చిన హామీకి ఇది పూర్తిగా విరుద్ధమని ఆయన మరచారు పార్టీ అధ్యక్షులు పరిపాలనలో జోక్యం పెట్టుకోరని ముఖ్యమంత్రి అన్నమాటకండ్లనీళ్ళు తుడిచేసుకుంటే, ఆచరణలోకి వచ్చేటప్పటికి ఈ మాట కన్నీందుగ. ఇది ఉన్నతస్థాయిలో పెద్ద అవినీతికి దారితీస్తుందికూడా ఈ ప్రకటనతోపాటు, అందులో మాదాకాంశాలను ముఖ్యమంత్రి బహిరంగముగా ఉపసంహరించుకోవలసిన కాలము, జనరల్ ఎన్నికలలో 70-80 శాతము కంటె ఎక్కువవోట్లు కాంగ్రెసుపొందగల్గి నప్పటికీ పరిపాలనలో ఎలాంటి న్యాయమైనభావుంటుందో చేసివుండదు; ముఖ్యమంత్రి కల్లడించినవన్నీ ఖరీ తిప్పగా వుంటుంది. పరిపాలనాసౌధజ్ఞులైన ముఖ్యమంత్రి త్వరలో తమ ప్రకటనను ఉపసంహరించుకొని ప్రజాపరిపాలనలో న్యాయ శాస్త్రవరణాన్ని న్యాయింపజేస్తారని గట్టిగా విశ్వసిస్తున్నాను."

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras 1 Editor: S Sambhu Prasad Phone: Madras 22244 & 21747 Hyderabad 5703

'ఉన్నత ఆదర్శాలకై కృషి చేయాలి'

అకాడమిల బాధ్యత: శ్రీ పి. వి. జి. సలహా

హైదరాబాద్, ఏప్రిల్ 21:- "ఆరంభిక్కి, దానికి ఇంపుగా వున్నదా లేదా అనేదే వాస్తవమైన కళకు ప్రధానము గాదనీ, కళ మనిషిలోని అంతరాళమును కదిల్చి పరిపూర్ణమైన చైతన్యము కలిగించేదిగా వుండాలనీ" నేడు ఇక్కడ లలితకళా అకాడమీ ఏర్పాటు చేసిన కళాకారుల సమావేశములో విద్యామంత్రి శ్రీ పి వి. జి రాజు చెప్పారు.

ఈ సమావేశమును ప్రారంభిస్తూ ఈ ఉన్నత ఆదర్శము కోసము పాంస్కృతిక అకాడమీలు కృషి చేయాలని మంత్రి అన్నారు. ఇటువంటి సమావేశాలవలన కళాకారులు, ఇతరుల మధ్యనే గాక దేశములో వివిధ రాష్ట్రాల మధ్య సంపర్కము, సాన్నిహిత్యము ఎక్కువ కాగలదన్నారు

అకాడమీ అధ్యక్షుడు గుజరాత్ గవర్నరు శ్రీ హెహిదీ నవాజ్ జంగ్ మాట్లాడుతూ కళాఖండాలను కొని విక్రయించుటకు గాను కేంద్రములో ఒక విభాగమును ఏర్పాటు చేయాలని సూచించారు కళాశాలలు, పాఠశాలల్లో పాంచుటకు గాను ప్రభుత్వము చిత్రపటాలను కొనాలనీ, ఇందువలన కళాకారులకు మంచి ప్రోత్సాహం లభించగలదని చెప్పారు

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ కరోత్తమరెడ్డి అతిథులకు స్వాగతము చెప్పారు

ఢిల్లీ సెంట్రల్ జైల్ ఖైదీలకు యోగాసనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 ఢిల్లీ సెంట్రల్ జైలు ఖైదీలకు యోగాసనాలు నేర్పుపథకం ఈ నెలనుంచి అమలు చేయబడుతున్నదని అధికార ప్రకటన తెల్లడిచేసింది

ప్రారంభంలో అన్నిటికల 25 మంది ఖైదీలజట్టుకు మూడువారాల శిక్షణ గలపబడుతున్నది తర్వాత వారు జైల్లోని వివిధవార్డుల ఖైదీలకు తిరగతులు తీసుకుంటారు ఈ ఖైదీలు మొత్తం 1800 మంది వారికి మే 1 నుండి తరగతులు ప్రారంభిస్తారని భావిస్తున్నారు

యోగ శిక్షణాచార్యులుగా ఖుదాబక్షా మిలటరీ అకాడమీలో ఇదే పదవిలో మూడేళ్ళు పనిచేసిన శ్రీ బలజీత్ సింగ్ అర్జీ నియమింపబడ్డారు

MB FANCYWARE

1 ఏప్రిల్ 1962 తేది నుండి మెసర్స్ పోపట్ జమాల్, 182, బ్రాడ్వే, మద్రాసు-1 వారిని మా ఎమ్ బి ఫ్యాన్సీవేర్ సామానులకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లుగా ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ, పుదుచ్చేరి లందు నియమించినట్లు ప్రకటించుచున్నాము.

ది మెటల్ బాక్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

MB METAL BOX

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి



మీరు ఏ విధముగా తలదువ్వుకొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశముల పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!

స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తంత మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము లక్షణాది కుటుంబములో వేడు పరిపాటి అయింది. ఈ శతాబ్దపు మనిషి జుట్టు ఒత్తుగా, పొడుగా పెరుగుటకు, కేశములు విగిపోగాండుకూడా కేశపుచ్చులను దూరుటలో మీ ఆనందమునకు అవధులు ఉండవు.

కాల్గేట్‌తో కనపడే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ పెచ్చుకొంటారు

COLGATE HAIR OIL

దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది!

కాల్గేట్

పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

హాయి, ఉత్సాహం, ఆరోగ్యవంతం ...

లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం మీద నీటిని పొండు

దుర్ద క్రిములుఅంటకుండా ఎప్పుడూ తప్పించుకో

అది మురికిలోగల క్రిములను తరిగి వేయును కాబట్టి లైఫ్‌బాయ్ వాడుటవల్ల. కుటుంబంలోఅందరి జీవితం ఆరోగ్యవంతం!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్